www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 275 సోమవారం, జూన్ 16, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను
# ప్రారంభించండి

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సూచన
- ఐటీఐలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి
- స్కిల్ యూనివర్సిటీకి మద్ధతు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం
- ఐటీఐల సిలబస్ అప్‌గ్రేడ్‌కు కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం



**హైదరాబాద్ జూన్ 15:** రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాల్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈసెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేసి దానిని ఐటీఐలకు అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్ధతు మిగతావి 2లో

## ఇరాన్‌లో
# 80 మంది మృతి

- గగనతలం మూసేసిన ఇజ్రాయిల్



**న్యూఢిల్లీ జూన్ 15:** మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయిల్ ఇరాన్ అణు కార్యక్రమాలపై దాడులు చేయడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత తారాస్థాయికి చేరింది. టాప్ మిలిటరీ జనరల్స్, అణు శాస్త్రవేత్తలు టార్గెట్‌గా ఇజ్రాయిల్ దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇరాన్ అణు కేంద్రాలు దారుణంగా దెబ్బతినడంతో పాటు కీలకమైన అధికారులు మరణించారు. ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌పై ప్రతీకార దాడులు చేస్తోంది. వందలాది మిస్సైళ్లతో ఇజ్రాయిల్ రాజధాని జెరూసలెంతో పాటు కీలక నగరాలైన టెల్ అవీవ్, హైఫా పై దాడులు చేసింది. శుక్రవారం ప్రారంభమైన ఈ సంఘర్షణ ఆదివారం కూడా కొనసాగింది. ఆదివారం తెల్లవారుజామున ఇరు దేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నాయి. ఇరాన్‌లోని ఎస్పీఎన్డీ అణు ప్రాజెక్టు ప్రధాన కార్యాలయం అయిన ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయంపై దాడులు చేసినట్లుగా ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) తెలిపింది. మిగతావి 2లో




# నేరగాళ్లకు నో ఎస్కేప్

- అంబిస్ టెక్నాలజీతో క్రిమినల్స్‌ను ట్రాక్

**హైదరాబాద్ జూన్ 15:-** కొత్తగా ఏదైనా నేరం జరిగితే... ముందుగా పాత నేరస్తుల డేటాను పోలీసులు పరిశీలిస్తారు. దాదాపు చాలా కేసుల్లో ఇదే ఆనవాయితీ ఉంటుంది. అంటే పాత నేరస్తుల క్రైమ్ తీరు.. వారి మోటో ఆధారంగా కేసులు ఛేదిస్తారు. అలాగే కొన్ని కేసుల్లో ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా కూడా క్రిమినల్స్ను పట్టుకుంటారు. ఇప్పుడు అందుకోసం కొత్త టెక్నాలజీ మిగతావి 2లో

## గౌరీకుండ్ సమీపంలో కుప్పకూలిన
# హెలికాప్టర్

- ఆరుగురు మృతి..?!



**న్యూఢిల్లీ జూన్ 15:** చార్‌ధామ్ యాత్రలో ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ అటవీ ప్రాంతంలో హెలికాప్టర్ కుప్పకూలింది. ప్రమాద సమయం లో హెలికాప్టర్‌లో పైలెట్, ఆరుగురు ప్రయాణికులు మొత్తం ఏడుగురు ఉన్నారు. వారిలో ఐదుగురు మృతి చెందారు. రుద్రప్రయాగ్ జిల్లాలోని గుప్త్‌కాశి నుంచి కేదార్‌నాథ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గుప్త్‌కాశి నుంచి తెల్లవారుజామున 5.17 గంటలకు హెలికాప్టర్ ప్రయాణీకులను ఎక్కించుకొని కేదార్‌నాథ్‌కు బయలుదేరింది. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ దారితప్పి కూలినట్లు తెలుస్తుంది. ఇది అర్యన్ ఏవియేషన్ కు సంబంధించిన హెలికాప్టర్ గా గుర్తించారు. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ లో ప్రయాణిస్తున్న ఏడుగురిలో ఐదుగురు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రమాద మిగతావి 2లో

## తవ్వకాలు జరుపుతుండగా
# భారీ ప్రమాదం

- కుప్పకూలిన 6 ఇళ్లు..12కి పైగా సమాధి!



**లక్నో జూన్ 15:** ఉత్తరప్రదేశ్ మధురలో ఘోర ప్రమాదం వెలుగులోకి వచ్చింది. ఆరు ఇళ్లు కుప్ప కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకుని ముగ్గురు మరణించారు. అదే సమయంలో, చాలా మంది ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్నట్లు సమాచారం, శిథిలాలను తొలగించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇళ్లు అకస్మాత్తుగా కూలిపో వడంతో ఆ ప్రాంతంలో గందర గోళం నెలకొంది. ఇక్కడి ఎన్‌క్లోజర్ (ఓపెన్ ల్యాండ్)లో జేసీబీతో తవ్వకం జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసు కుందని స్థానికులు తెలిపారు. మధురలోని గోవింద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. మిగతావి 2లో

## ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు
# ఎన్నికల షెడ్యూల్



**హైదరాబాద్ జూన్ 15:** పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల నుంచి నేతలు హాజరయ్యారు. ఒక్కో మండలానికి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిన మంత్రి, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. రేపటి క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, స్పష్టమైన తేదీలు ప్రకటిస్తాం అని తెలిపారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని, ఆ తర్వాత సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారు. ఎన్నికలకు రావడానికి 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కావున, మీరు మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లను వెంటనే గుర్తించి పరిష్కరించి, సిద్ధంగా ఉండాలి," అని మంత్రివర్యులు సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేయాలని సూచించారు. "ప్రజలలోకి సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తీసుకెళ్లే బాధ్యత నాయకులదే. ఇప్పటికే అనేక పథకాలు ప్రజల దరి చేరాయి. రాబోయే వారం రోజుల్లో అర్హులైన రైతులకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్, వారి మిగతావి 2లో



## విద్య కోసం ఎన్ని నిధులైనా
# ఖర్చు చేస్తాం

- విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తు
- విక్టోరియా మెమోరియల్ స్కూల్ కు 5 కోట్లు నిధులు మంజూరు
- విక్టోరియా మెమోరియల్ హోమ్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్ జూన్ 15:** విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన తన పుట్టినరోజు సందర్భంగా కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ హోమ్‌లో విద్యార్థులు, అధికారులు, స్థానిక నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య ద్వారానే మానవ వనరులు మెరుగుపడి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంతటి ప్రాధాన్యత మిగతావి 2లో

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి
# మాజీ మంత్రి హరీష్ రావు లేఖ



**హైదరాబాద్ జూన్ 15:** ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని మూడు దశల్లో బనకచర్ల వరకు తరలించేందుకు కేంద్రానికి PFR సమర్పించడాన్ని హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది తెలంగాణ హక్కులను కాలరాయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు ప్రకారం, ఈ ప్రాజెక్టును కేంద్రం ఇంకా ఆమోదించకముందే ఏపీ యూనిలేటరల్‌గా ముందుకు వెళ్లడం రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని, నదీజలాల బోర్డు నిబంధనలను ఉల్లంఘించడం. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జూన్ 13న కేంద్ర జలశక్తి మంత్రికి లేఖ రాసి దీనిని వ్యతిరేకించి నందుకు హరీష్ రావు ఆయనను అభినందించారు. హరీష్ రావు లేఖలో పేర్కొన్న విధంగా, తెలంగాణ రాష్ట్రానికి గోదావరి జలాల్లో 969 టీఎంసీల వాటా ఉండగా, ఇప్పటివరకు 600 టీఎంసీల వినియోగం జరిగింది. కానీ కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా ప్రాజెక్టుల DPRలు ఇంకా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పోలవరం ద్వారా 80 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే, గోదావరి ట్రిబ్యునల్ Annexure C ప్రకారం, తెలంగాణకు అదనంగా మిగతావి 2లో

## రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఐటీఐలన్నింటికీ ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లు కాలానుగుణంగా ఐటీఐల్లో సిలడస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేష్ రంజన్ , పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌లో 80 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

అణు అర్కైవ్ దాడి పెట్టిన ప్రదేశాన్ని కూడా టార్గెట్ చేసినట్లు వెల్లడించింది. ఇజ్రాయిల్ టెహ్రాన్‌లోని అతిపెద్ద చమురు డిపో అయిన షహ్రాన్‌ని టార్గెట్ చేసింది. శనివారం ఇజ్రాయెల్ దాడిలో అగ్నిప్రమాదం సంభవించిన తర్వాత, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం అయిన సౌత్ పార్స్ క్షేత్రంలో ఉత్పత్తిని కూడా ఇరాన్ పాక్షికంగా నిలిపివేసింది. ఇజ్రాయెల్ సైన్యం శుక్రవారం ఆపరేషన్ "రైజింగ్ లయన్"ను ప్రారంభించిన తర్వాత నుంచి ఇరాన్‌లో 78 మంది మరణించారని, 320 మందికి పైగా గాయపడ్డారని యూఎన్‌లోని ఇరాన్ రాయబారి వెల్లడించారు. మరోవైపు, ఇరాన్ జరిపిన దాడుల్లో కనీసం 10 మంది ఇజ్రాయిలీలు, 300 మందికి పైగా గాయపడినట్లు వెల్లడించింది.

## ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్

(మొదటి పేజీ తరువాయి)


వారి ఖాతాల్లో జమ చేయబడుతుంది," అని మంత్రి పేర్కొన్నారు. మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు, నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా స్థానిక నాయకులదే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తవ్వాలి అని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం అన్ని మండలాల నేతలకు ప్రత్యేక సూచనలు చేసిన మంత్రి, గెలుపు కోసం క్రమబద్ధమైన ప్రణాళికతో పనిచేయాలని పిలుపునిచ్చారు

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, డిండి వంటి పాత ప్రాజెక్టులకు వినియోగించే అవకాశం కలుగుతుంది. ఇటీవల ISRWD చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్ పరిధిని విస్తరించడంలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయం కూడా ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టులో వేసిన కేసుతో పాటు కేంద్రంతో చేసిన పదేళ్ల పోరాటం ఫలితంగా ఇప్పుడు 157.5 టీఎంసీల అదనపు వాటా కోసం వాదించే అవకాశం లభించిం దన్నారు. తెలంగా ణ నీటి హక్కులపై కేంద్రం ముందు గట్టిగా వాదించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు సూచించారు. ఏపీ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలన్న డిమాండ్‌ను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా ముందుకు తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు



**తిరుమల, జూన్ 15:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లలో నిండి సేవా సదన్ వరకు క్యూలైన్లోలో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 91,720 మంది భక్తులు దర్శించుకోగా 44,678 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించు కున్న కానుకల ద్వారా రూ. 3.80 కోట్లు ఆదాయం వచ్చింద న్నారు. కాగా ఆదివారం సినీ ప్రముఖులు శ్రీవారిని దర్శించు కున్నారు. నటుడు సుమన్, రాజేంద్రప్రసాద్ వేరువేరుగా స్వామి వారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు

# నేరగాళ్లకు నో ఎస్కేప్

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తెస్తున్నారు తెలంగాణ పోలీసులు. ఆ టెక్నాలజీ ఏంటి? ఎలా పని చేస్తుందో చూద్దాం. నేరాలు చేసేవారు ఇక తప్పించుకోలేరు. వరుసగా నేరాలు చేసేవారు ఇక తప్పించు కోలేరు... కొత్త టెక్నాలజీతో దుమ్ము దులిపేయనున్న పోలీసులు. ఎందుకంటే పోలీసులు కొత్త టెక్నాలజీతో దుమ్ము దులిపేయనున్నారు.. పోలీస్ శాఖ తెస్తున్న అంబిస్ టెక్నాలజీతో క్రిమినల్స్ఎక్కడున్నా వారి గత చరిత్ర ఆధారంగా పోలీసులకు ఇట్టే దొరికిపోతారు. ఇప్పటివరకు వేలిముద్రలకే పరిమితమైన పోలీసులు ఇక నుంచి నేరగాళ్ల కాలిముద్రలు కూడా సేకరించనున్నారు. ఇందుకోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబిస్ పరికరాలను రూపొందించారు. ఈ పరికరంతో నేరస్తుల కాలిముద్రలు, ఐరిస్, ముఖ కవలికలు, ఎత్తు, బరువు, చేతి రాత ఇలా ప్రతీ అంశాన్ని నిక్షిప్తం చేసే అవకాశం ఉంది. ఏదైనా నేరం జరిగినప్పుడు అది చేసినవారిని గుర్తించేందుకు పోలీసులు తమ వద్ద ఉన్న పాత నేరస్తుల వివరాలతో తెలుసుకోవచ్చు..నేరగాళ్ల వేలిముద్రలు, అరచేతి ముద్రలు తీసుకునేవారు. ఇప్పటివరకు నేరస్తులను గుర్తించేందుకు పోలీసులు అఫీజ్ టెక్నాలజీ వినియోగిస్తున్నారు. దీనితో లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మాత్రమే తీసుకునేవారు. అయితే నేరస్తులు తెలివితేటలతో తమ వేలిముద్రలు, అరచేతి ముద్రలను లైవ్ స్కానింగ్ లో క్లారిటీగా రాకుండాచూసుకుంటున్నారన్న ఫిర్యాదులున్నాయి. చాలాసార్లు దీని ద్వారా నేరస్తులను గుర్తించడంలో ఇబ్బందులు వస్తున్నాయి. అందుకే ఇక నుంచి దీనికి భిన్నంగా ఉండే చూసుకుంటున్నారన్న ఫిర్యాదులున్నాయి. చాలాసార్లు దీని ద్వారా నేరస్తులను గుర్తించడంలో ఇబ్బందులు వస్తున్నాయి. అందుకే ఇక నుంచి దీనికి భిన్నంగా ఉండే అంబిస్ టెక్నాలజీని వినియోగించబోతున్నారు పోలీసులు. అంబిస్ టెక్నాలజీలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఇందులో ఆప్టిఫ్లెక్స్ ఆల్ ఇన్ వన్, ఐరిస్ స్కానర్, ఎప్సన్ వి 39 స్కానర్, లాజిక్ వెబ్ కామ్, హెల్త్ సెన్స్ బీఎస్ 161, ఎంఎస్ సీడీ పాపిలోన్ పామ్ లైవ్ స్కానర్ ఉంటాయి. వీటన్నింటి ద్వారా సేకరించే వివరాలను అంబిస్ డాటా బేస్లో నిక్షిప్తం చేస్తారు. ఏదైనా నేరం జరిగినప్పుడు అక్కడి సాక్ష్యాల తో సరిపోలుస్తారు. నేరస్తులను పట్టుకోవడం సులువవుతుందని అధికారులు చెబుతున్నారు... ఈ కొత్త టెక్నాలజీని నిర్మల్ జిల్లాలోని 12 ఠాణాల్లో అమలు చేయనున్నట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. దీనికోసం సంబంధిత పరికరాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్త టెక్నాలజీతో నేరస్తులను గుర్తించడం సులభంగా మారుతుంది. పోలీస్ అధికారులకు సాంకేతిక ఇబ్బందులు కూడా తొలగిపోతాయన్నారు.. నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడం అంబిస్ కీలకపాత్ర. మొత్తం గా నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడం వంటి అంశాలలో అంబిస్టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతోందనేది వాస్తవం

# గౌరీకుండ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్

(మొదటి పేజీ తరువాయి)

స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. **హెలి కాప్టర్‌లోని ప్రయాణీకులు:** రాజ్‌వీర్ (పైలట్), విక్రమ్ రావత్, వినోద్, తృష్టి సింగ్, రాజ్‌కుమా, శ్రద్ధ, రాశి(10 ఏళ్ల బాలిక). **సీఎం ధామి ట్వీట్..** హెలికాప్టర్ ప్రమాదంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ స్పందించారు. రుద్రప్రయాగ జిల్లాలో హెలికాప్టర్ ప్రమాదం గురించి చాలా విచారకరమైన వార్తలు అందాయి. ఎస్డీఆర్ఎఫ్, స్థానిక పరిపాలన, ఇతర రెస్క్యూ బృందాలు సహాయ, రెస్క్యూ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యాయి. ప్రయాణీకులందరి భద్రత కోసం నేను బాబా కేదార్ ను ప్రార్థిస్తున్నాను అని ట్విటర్ వేదికగా పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ పౌర విమానయాన అభివృద్ధి అథారిటీ చెప్పిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 5:20 గంటల ప్రాంతంలో శ్రీ కేదార్‌నాథ్ ధామ్ నుండి గుప్త్ కాశి వెళ్తున్న హెలికాప్టర్ గౌరికుండ్ సమీపంలో కూలిపోయినట్లు సమాచారం. పైలట్ (ఐదుగురు పెద్దలు, ఒక పిల్లవాడు) సహా ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. హెలికాప్టర్‌లోని ప్రయాణికులు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందినవారు. సంఘటన స్థలంకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లాయని తెలిపారు.

# తవ్వకాలు జరుపుతుండగా భారీ ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించిన 6 ఇళ్లు అకస్మాత్తుగా కూలిపోయాయి. ఈ ఇళ్లు కచ్చా దిబ్బపై నిర్మించారు. ఇళ్లు కూలిపోతున్న శబ్దం విని, సమీపంలో నివసిస్తున్న ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు వచ్చారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో 6 ఇళ్ళు అకస్మాత్తుగా కూలిపోయాయి. ఇప్పటివరకు ముగ్గురు మరణించారు. నలుగురిని శిథిలాల నుండి బయటకు తీశారు. మరో 10-12 మంది ఇంకా శిథిలాల కింద సమాధి అయ్యి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, అధికారులు, అగ్నిమాపక దళం బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతులను తోటారామ్ (38), ఇద్దరు సోదరీమణులు యశోద (6), కావ్య (3) గా గుర్తించారు. కూలిపోయిన 6 ఇళ్ళు కూడా ఒక మట్టి దిబ్బపై నిర్మించినట్లు సమాచారం. ఇక్కడ జేసీబీ సహాయంతో ఖాళీ స్థలంలో తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు చెప్పారు. అప్పుడు అకస్మాత్తుగా మట్టి కూలిపోయి, ఒక్కొక్కటిగా ఇళ్ళు శిథిలాలుగా మారాయి. ఈ సంఘటన జరిగినప్పుడు భూకంపం వచ్చినట్లు అనిపించిందని స్థానికులు తెలిపారు. ఇళ్లలోని జనం బయటకు పారిపోయే అవకాశం కూడా లభించలేదు. పోలీసులు ప్రజలను ప్రశ్నిస్తూ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.


# విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న విద్యా రంగానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ తో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మొదటి దశలో 11,600 కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామని, విలువైన విక్టోరియా మెమో రియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు. విక్టోరియా మెమోరియల్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వెంటనే ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌కో శాఖలోని సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి ఈ కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. నిధులు వెంటనే విడుదల చేస్తామని, ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరంవిక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో చదువుకుంటున్న అనాథ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

- ప్రభాకర్, ప్రణీత్‌లను ఒకేసారి విచారణ




**హైదరాబాద్ జూన్ 15:** ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచింది సిట్. నాకేం తెలీదని ప్రభాకర్ రావు అంటుంటే ప్రభాకర్ రావు చెప్పిందే తాను చేశానని ప్రణీత్ రావు అంటున్నాడు !! దీంతో ఇద్దరినీ కలిపి వాచారించాలని భావిస్తున్నారు సిట్ అధికారులు. అలా ఐతే కానీ.. అసలు బండారం బయటపడేలా లేదు. ఫోన్ ట్యాపింగ్ నిందితులంతా ప్రభాకర్ రావు పేరు చెప్తుంటే ప్రభాకర్ రావు మాత్రం తెలీదు గుర్తులేదు.. మరిచిపోయా అంటూ సిట్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడట !ఫోన్ ట్యాపింగ్ కీలక నిందితుడు.. ప్రభాకర్ రావు అమెరికా నుంచి తిరిగిరావడంతో కేసు కొలిక్కి వస్తుందని భావించారు. కానీ.. ప్రభాకర్ రావు కథ మొదటికి తెచ్చారు. ఇప్పటికే ఈ కేసులో ఉన్న నిందితులంతా ప్రభాకర్ రావు పేరు చెప్పారు. తన డైరెక్షన్‌లోనే ట్యాపింగ్‌కి పాల్పడ్డామని ఆధారాలు కూడా పోలీసులకు సమర్పించారు. కానీ.. ప్రభాకర్ రావు మాత్రం తనకేం తెలీదని.. శాఖాపరమైన ఆదేశాలు మాత్రమే ఇచ్చానని చెప్తున్నాడు. అదీకాకుండా ఉల్టా సిట్ అధికారులనే ప్రశ్నిస్తున్నాడు. నాపై ఉన్నతాధికారులను కూడా ఈ కేసులో ఎందుకు చేర్చలేదని సిట్ అధికారులనే ప్రశ్నిస్తున్నాడు. దీంతో సిట్ అధికారులు ఈసారి పక్కాగా ప్లాన్ చేశారు. రెండుసార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ ఈసారి అనూహ్యంగా ప్రణీత్‌రావును మరోసారి విచారించింది. ప్రభాకర్ రావు ఎలాంటి ఆదేశాలు ఇచ్చాడు అనే వివరాలపై మరోసారి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. మరుసటి రోజే అంటే ఈరోజు ప్రభాకర్ రావును మరోసారి విచారణకు పిలిచారు సిట్ అధికారులు. ప్రణీత్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ప్రభాకర్ రావు ముందుంచి విచారణ స్టార్ట్ చేశారు. మధ్యాహ్నం తర్వాత ప్రణీత్ రావును కూడా సిట్ కార్యాలయానికి పిలిచి ఇద్దరినీ ఒకేసారి విచారించాలని భావిస్తున్నారు సిట్ అధికారులు. రెండోసారి విచారణకు ప్రభాకర్ రావును పిలిచిన సిట్ అధికారులు తన మొబైల్ ఫోన్లు,



# తెలంగాణలో ఐదురోజులు వానలే వానలు..!

**హైదరాబాద్ జూన్ 15:** తెలంగాణలో ఈ నెల 19 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. దక్షిణ బంగ్లాదేశ్‌ను ఆనుకొని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంపైనున్న ఆవర్తనం ప్రస్తుతం పరిసర ప్రాంతాలు, సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. ఉత్తరకోస్తాంధ్ర, పశ్చిమ బంగాళాఖాతంపై సముద్రమట్టానికి 5.8 కిలోమీట్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిం దని.. ఈ ఆవర్తనం ఉత్తర బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనంలో కలిసిపోయిందని పేర్కొంది. తూర్పు మధ్యప్రదేశ్ నుంచి బంగ్లాదేశ్ వరకు ఛత్తీస్‌గఢ్, జార?ండ్, గంగానది మీదుగా ఓ ద్రోణి.. సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. మరాఠ్వాడ, పరిసర ప్రాంతాల మీదుగానున్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆదివారం సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. మంగళశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వివరించింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌తో పాటు నల్గొండ, సిద్దిపేట, భువనగిరిలో వర్షాలు కొనసాగుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురిశాయి. అత్యధికంగా ములుగు జిల్లా వెంకటాపూర్ 7 సెంటీమీటర్లు, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో 6.8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# గోడ కూలి ఇద్దరు కార్మికులు మృతి



**అమరావతి, జూన్ 15:** ఆంధ్రప్రదేశ్‌లో గోడ కూలిన ఘటనలో ఇద్దరు కూలిలు మృతి చెందారు. విజయనగరం జిల్లా చిన్నారావు, ఎర్రిబాబు అనే ఇద్దరు కూలిలు గోడను కూల్చివేస్తుండగా ప్రమాదవశాత్తు వారి మీద పడింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీ సులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని మృతదేహాలను వెలికితీయించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు.

## మృతదేహం వద్ద కంటతడి పెట్టుకున్న వానరం



**ములుగు ప్రతినిధి జూన్ 15( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా బీసీ మర్రిగూడెంలో మూగజీవి చూపించిన ప్రేమ స్థానికుల గుండెను కదిలించింది. వెంకటాపురంలోని దుర్గమ్మ గుడిలో ప్రసాదం పెడుతూ ఓ వానరంతో స్నేహం పెంచుకున్న వీర్రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన రాక లేకపోవడన్ని గమనించిన వానరం ఇంటికి వెళ్లి మృతదేహం వద్ద కూర్చొని కంటతడి పెట్టింది.కదువు నింపిన విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిన ఈ సంఘటనను చూసిన గ్రామస్తులు వానర ప్రేమకు కంటతడి పెట్టుకున్నారు.

## సముద్రాల రమేష్ పై చర్యలు తీసుకోవాలి

**నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు**



**ములుగు ప్రతినిధి, జూన్ 15 (పీపుల్స్ న్యూస్ )**ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన సముద్రాల రమేష్ పై చర్యలు తీసుకోవాలని నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్కరాజు అన్నారు. బండారుపల్లి గ్రామ శివారు లో సర్వే నెంబర్ 573/24 లో తను 2023 సంవత్సరంలో 20 గుంటలు భూమిని అదే గ్రామానికి చెందిన జేరిపోతుల చొక్కయ్య వద్ద నుండి కొనుగోలు చేసినట్లు రాజు తెలిపారు. దళితుడిని అయినందుకు పలుపురు తనపై కుట్ర చేసి ఇబ్బందులు పెడుతున్నారని, సముద్రాల రమేష్ తండ్రి రాజయ్య అనే వ్యక్తి తరచూ తను కొనుగోలు చేసిన భూమి మీదకు వస్తూ దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ, ఈ భూమిని జేరిపోతుల ప్రమీల వద్ద కౌలుకు తీసుకున్నాను, నీకు అమ్మినోల్లను అడుక్కోపో... అని ప్రతి సారి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. సముద్రాల రమేష్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ములుగు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు వాస్తవాలను పరిశీలించి తనకు న్యాయం చేయాలని నక్కరాజు కోరారు.

## విద్యుత్ షాపుతో ఆవు దూడ మృతి

**-70 వేల నష్టం**





**ములుగు ప్రతినిధి (వెంకటాపూర్ ) జూన్ 15( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని బూరుపేట గ్రామపంచాయతీ పరిధిలోగల అంధు గుల మీది రైతు భూనేని రమేష్ సంబంధించిన ఆవు దూడ విద్యుత్ షాక్ తో మృతి చెందాయి.రైతు చెప్పిన వివరాల ప్రకారం సాయంత్రం మేతకు వెళ్లి వస్తుండగా తిమ్మాపూర్ పరిధిలోగల ట్రాన్స్ఫార్మర్ దగ్గర మేతకు వెళ్లి విద్యుత్ షాకు గురైనట్లు తెలిపారు. వాటి విలువ 70 వేలు ఉంటుంది. మృతి చెందిన ఆవు దూడను విద్యుత్ శాఖ అధికారులు పంచనామా చేశారు. రైతు రమేష్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని తెలిపారు.

## గుర్తుతెలియని శవం



**ములుగు (తాడ్వాయి) ప్రతినిధి జూన్ 15 (పీపుల్స్ న్యూస్):** ఆదివారం సాయంత్రం ఓ గుర్తు తెలియని వ్యక్తి మేడారం గ్రామంలో సమీపంలో అపస్మారక స్థితిలో ఉండగా స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆతని వద్ద ఉన్న ఆధార్ కార్డు పరిశీలించగా ఒడిస్సా రాష్ట్రం అని ఉందని ఇతను మేడారం చుట్టుపక్కల ఏదయినా పని కోసం వచ్చినట్లు ఉందని వివరాలు తెలిస్తే దగ్గర్లోని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి 8712670087, పోలీస్ స్టేషన్ 8712670088 తెలుపాలన్నారు

## మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, జూన్ 15, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు , (గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్నాగారాజు ప్రజాభవన్ కు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు అధ్యక్షులు జి.చెన్నయ్య, రమేష్ పాటిల్, కర్రు మహేష్, జక్కుల అశోక్, జగన్, సదా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిసలిస్ హైట్స్" ప్రైమరీ స్కూల్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్, జూన్ 15, (పీపుల్స్ న్యూస్ )** :జీడి మెట్ల డివిజన్ ఎం. ఎన్.రెడ్డి నగర్ లో గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రిసలిస్ హైట్స్" ప్రైమరీ స్కూల్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద కలలకు ప్రారంభం బుడి బుడి అడుగులతోనే ప్రారంభమనే ఆలోచనతో ఆరంభమైన ఈ క్రిసలిస్ హైట్స్ పాఠశాల ఇప్పటికే బెంగళూరు వ్యాప్తంగా మంచి పేరు గడించిందన్నారు. ఇప్పుడు హైదరాబాద్ లో మన సుచిత్ర ప్రాంతంలో నూతన శాఖను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు డిజిటల్ క్లాస్ లతో కూడిన విద్యను అభ్యసిస్తూ మంచి పేరును గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శివ కుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పద్మ, సత్య రెడ్డి, దివ్యా భారతీ, సుష్మా, రాను మిత్రా, రుక్మిణి, రామలక్ష్మి, రాధ, మాధవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, బాల మల్లేష్,విజయ్ హరీష్, శ్రీకాంత్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మొండిచేయి..!

**-ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పక్షపాతం..!!**
**-అధికార పార్టీ నేతల ఇష్టారాజ్యం..!!!**
**-ప్రభుత్వ నిబంధనలకు పాతర..!!!!**
**-కాంగ్రెస్ లీడర్లపై మండిపడుతున్న ప్రజానీకం**
**-స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్న జనం**

**మొగుళ్ళపల్లి జూన్ 15 (పీపుల్స్ న్యూస్):** పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం నేతలు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ అర్హులకు ఇండ్లు రాకుండా మొండిచేయి చూపుతున్నారు. ఇండ్ల మంజూరు కోసం అధికారులు సర్వే చేసి అర్హులను గుర్తించారు. అయినప్పటికీ అధికార పార్టీ నేతలు చెప్పిన వారికే ఇండ్లు మంజూరు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరుగొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన క్షేత్రస్థాయిలో అవి కార్యరూపం దాల్చడం లేదు. నేతలు పక్షపాతం చూపుతుండడంతో అర్హులైన వారు నష్టపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేదలకు పథకాలు దక్కకుండా అన్యాయం చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఈ తంతు మొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో జరుగుతుందని ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అర్హులనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని పదేపదే ఎంత చెప్పినా ఆయన మాటలకు మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలువనివ్వడం లేదా అనే అనుమానాలు ప్రజలలో కలుగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లను వాటాలుగా పంచుకుని అనర్హులైనప్పటికీ వారి అనుచరులకు, రక్త సంబంధీకులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నారనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ పూర్తిగా డామేజ్ అయిందని ప్రజలు అంటున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడంతో కాంగ్రెస్ లీడర్లపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ ఎఫెక్ట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగలనుందని మేధావులు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇండ్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ ప్రజలను ఉచితలకై చేయి చాచే స్థితికి దిగజార్చిన కేసీఆర్



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 15 (పీపుల్స్ న్యూస్) :**ఉద్యమ గొంతుకలని ఉరిగా మార్చి..కుటుంబ రాజ్యమనే శిల్పాన్ని చెక్కిన ఆ పాతికేళ్ళ పయనం..రాష్ట్రం సాధించామనే ఆనందం తప్ప..అన్ని వర్గాల ప్రజల ఆశలను వమ్ము చేసి..అభివృద్ధిని ఒకే కుటుంబానికి పరిమితం చేసి..ఉద్యమకారుల కుటుంబాలను నిర్లక్ష్యం చేసి..కొలువులన్ని ఒకే కుటుంబానికి ఇచ్చి..తెలంగాణ ప్రజలను ఉచితాలకై చేయి చాచే స్థితికి దిగజార్చిన పయనం ఆ పాతికేళ్ళది.ఆత్మగౌరవమే ధ్యేయంగా సాగిన ఉద్యమ ఆశయం..టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆవిరయ్యింది. సంపదని తాము స్వంతం స్వాహా చేస్తూ..ప్రజలు ప్రశ్నించకుండా కుక్కకు బొక్కలు వేసినట్లు ఉచితాల ఊబిలో తెలంగాణ ప్రజలను దించిన దిక్కుమాలిన పయనం ఆ పాతికేళ్ళలో ఓ సింహభాగం. ఉద్యమ పార్టీ..పక్కా రాజకీయ పార్టీ అయింది..రాజకీయ పార్టీ రంగులు మార్చింది..పేరు మార్చింది..రూటు మార్చింది.. చివరాఖరికి ప్రజలను ఏమార్చింది.అందుకే వారి దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ కేసీఆర్%c%%..ని అధికారానికి దూరం చేసి..అంతటితో బుద్ది రాకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నాకి పరిమితం చేసింది.తెలంగాణ సమాజం ఎంత ప్రేమిస్తదో..తేడా వస్తే అంతే ద్వేషిస్తది..అందుకు ఆ పాతికేళ్ళ పయనం సాగించిన పార్టీకి ప్రజలు ఇచ్చిన గుండుసున్నానే సాక్ష్యం కాంగ్రెస్ పార్టీ సేవలోఆకుతోట లక్ష్మి-కుమారస్వామిరంగాపురం మాజీ ఎంపీటీసీ

## అందరం కలుద్దాం...ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం

**నూతన అధ్యయనంగా అడవి తల్లి ఒడి..అమ్మ ఒడి.**
**మేడారం అడవుల్లో నినాదాలు ఇచ్చిన రెంజ్ అధికారి అబ్దుల్ రెహమన్**



**ములుగు ప్రతినిధి జూన్ 15( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా ఏటూరునాగారం రెంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో, మేడారం అడవుల్లో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అటవీ క్షేత్రధికారి ప్లాస్టిక్ నిర్మూలనపై చర్యలు తీసుకున్నారు. ఆదివారం మేడారం అడవుల్లో పర్యాటన సందర్శంగా, వనదేవతలను సందర్శించిన భక్తులకు,ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాలపై ,పర్యావరణంపై ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయో అని మాట్లాడుతూ,మేడారం అభయారణ్యంలో, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతూ,జీవుల మనుగడ, మరియు అటవీ సంరక్షణ ప్రాథమిక బాధ్యతతో కూడిన ప్రధాన ధ్యేయంగా ఇది అందరి బాధ్యతగా ఉండాలని, వ్యర్థాలు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతాయని,ప్లాస్టిక్ అనేది వందల సంవత్సరాల నుండి ప్లాస్టిక్ నేలలో కలిసిపోకుండా,భూమిని విషపూరితం చేస్తాయని,జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని లేదా వాటిలో చిక్కుకొని చనిపోతున్నయని,పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని అన్నారు.ఈ సందర్భంగా మేడారం వచ్చిన యువకులను ఉద్దేశిస్తూ ..అడవుల్లో మద్యం సేవించడం, మత్తు పదార్థాలను డిపాజిట్ చేయడం నేరమని,ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తూ,ప్లాస్టిక్,మద్యం సేవించడం, మత్తుపదార్థాలు,అడవిలో అగ్గి పెడితే 14 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఊరట్టం మేడారం సెక్షన్ ఆఫీసర్, బీట్, బెస్ క్యాంప్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితుని కుటుంబానికి స్నేహితులు ఆర్థిక చేయూత

**మృతుడు కుమార్తెకు రు. 85 వేల ఫిక్స్ బాండ్.**



**రేగొండ,జూన్15(పీపుల్స్ న్యూస్):**కలిసి చదువుకున్న తోటి మిత్రుడు చిన్న వయసులోనే అకాల మరణం చెందడంతో కలత చెందిన తోటి స్నేహితులు తామున్నామంటూ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి స్నేహం గొప్పదనాన్ని చాటి చెప్పారు.ఇటీవల రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన బోయిని తిరుపతి రాజు అను యువ రైతు, తోటి స్నేహితుడు వారం క్రితం వ్యవసాయ పొలంలో రోటవేటర్ కొడుతూ బావిలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. తన స్నేహితుడు బోయిని తిరుపతి రాజ్ కుటుంబానికి భారతి ఆశ్రమ పాఠశాల 2008-09 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులు ముందుకు వచ్చి మృతుడి కుటుంబ సభ్యులను అండగా నిలిచారు. తన మిత్రుడు కానరాని లోకాలకు వెళ్ళడం పట్ల తిరుపతి రాజ్ మిత్రులు కంటతడి పెట్టుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. తమ మిత్రుడి కుటుంబానికి ఎలాంటి ఆపద రావద్దు అని తోటి మిత్రులంతా కుమార్తె అక్షయ పేరు మీద పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ఓపెన్ చేసి సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.85000 లను ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి అందించినట్లు మిత్రులు తెలిపారు. తన మిత్రుడి కుటుంబానికి తామెప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి ఆశ్రమ ఉన్నత పాఠశాల 2008-09 10వ తరగతి మిత్ర బృందం స్నేహితులు రేపాక లోని మృతిని ఇంటి వద్ద కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎలాంటి ఆపదలున్న తాము అందుబాటులో ఉండి అండగా ఉంటామని అన్నారు. తిరుపతి రాజు స్నేహితులు కుటుంబ కు ఆర్థిక చేయూత అందించడంతోపాటు ఆమెడగా ఉంటామని భరోసా ఇవ్వడంతో బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

## సామూహిక అక్షరాభ్యాసంలో కానరాని ప్రోటోకాల్

**-మాజీ ప్రజా ప్రతినిధులకు అందని ఆహ్వానం**
**-అధికార పార్టీ నాయకులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం**
**-పాఠశాలలో రాజకీయం ఏమిటని ప్రశ్నిస్తున్న ప్రజానీకం**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 15( పీపుల్స్ న్యూస్)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లిలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈనెల 13న నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని, మాజీ ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించకపోవడంతో ఆ గ్రామంలో రాజకీయ రగడ మొదలైంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పార్టీలకతీతంగా అందరినీ కలుపుకొని పోయి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాల్సింది పోయి అధికార పార్టీకి చెందిన నాయకులను ఆహ్వానించి..మాజీ ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి పదవి లేని అధికార పార్టీ నాయకులతో సామూహిక అక్షరాభ్యాసం ఎలా చేయిస్తారని, ప్రభుత్వ ఉపాధ్యాయులై ఉండి పాఠశాలలో రాజకీయం చేయడం ఏమిటని మేధావులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల ప్రారంభం రోజు నుండే పాఠశాల ఆవరణలో రాజకీయ రంగు పులమడం దేనికి నిదర్శనమని ప్రజలు నిలదీస్తున్నారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి..విద్యా కమిటీ మరియు ప్రజాప్రతినిధులను ఆహ్వానించని పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడలు శరీర ధారుఢ్యానికి, మానసిక ప్రశాంతత పెంపొందుతాయి

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూన్ 15, ( పీపుల్స్ న్యూస్ ) :** క్రీడలు శరీర ధారుఢ్యానికి, మానసిక ప్రశాంతత పెంపొందుతుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్ నాయక్ నగర్ ఇండోర్ స్టేడియం నందు గత రెండు రోజులుగా "ఎస్ స్పోర్ట్స్ క్లబ్" ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. క్రీడాకారుల్లో పోటీతత్వం, మరింత నైపుణ్యాన్ని పెంపొందిస్తాయన్నారు.అనంతరం ప్లాటినం విభాగం,గోల్డ్ విభాగాలలో విజేతలుగా నిలిచిన చంద్రబాబు, దిలీప్, చంద్ర గోపి, ఎస్వీఎల్ ప్రసాద్, స్వామి, రామంత్, అశోక్, జీవన్‌లతో పాటు రన్నరప్ గా నిలిచిన శ్యామ్,భరత్,భరత్, జితేంద్ర, ప్రసాద్, అశోక్, కన్న, జ్యోతిర్మయులతో పాటు తృతీయ, నాల్గవ స్థానం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గాప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు.. గాంధీ భవన్‌లో రెడీ అవుతున్నాయి.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫైర్



**హైదరాబాద్** బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు గాంధీభవన్‌లోనే రెడీ అవుతున్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు తయారవుతున్నాయని.. వాట్సాప్‌లో స్టేటస్ పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న కేసులన్నీ తప్పుడు కేసులే అని ఒక మాజీ పోలీసు అధికారిగా చెబుతున్నానని స్పష్టం చేశారు. .కొణతం దిలీప్‌పై ఆదిలాబాద్ జిల్లాలో అక్మ కేసులు పెట్టారని.. ఆయన్ను నిర్మల్ పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరి చారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిర్మల్ కోర్టు మెజిస్ట్రేట్ దిలీప్‌కు బెయిల్ ఇస్తే వెంటనే కడెం పోలీసులు వచ్చారని పేర్కొన్నారు. ఇదెక్కడి ఆటవిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు అవుతున్నాయని మండి పడ్డారు. వాట్సాప్‌లో స్టేటస్‌లు పెట్టినా కేసులుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా

**బీఆర్ఎస్ పార్టీ , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూన్ 15, (పీపుల్స్ న్యూస్ ):** నిండుమనసుతో హాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని బీఆర్ఎస్ పార్టీ , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ కాశీ విశ్వేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్ నందు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో హ్యాట్రిక్ విజయంతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన కెపి.వివేకానంద్ ని సన్మానిస్తూ "సన్మాన సభ" ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని కార్యక్రమ నిర్వాహకులు గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని చూసి నిండు మనసుతో తనన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునః నిర్మాణ పనులకు ముందుకు వచ్చి తమ తోడ్పాటునందిస్తున్న దాతలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ , టెంపుల్ కమిటీ చైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయ ప్రధాన కార్యదర్శి శివరాం రెడ్డి, కోశాధికారి రాము, కాలనీవాసులు లక్ష్మీ మోహన్, మోహన్ రావు, సంజీవరావు, చంద్రారెడ్డి, హరికృష్ణ, కిరణ్ కుమార్, బాల శ్రీనివాసమూర్తి, చంద్రశేఖర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు ఇంద్రా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



**కూకట్ పల్లి, జూన్ 15, (పీపుల్స్ న్యూస్ ) :** సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదన ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ లు అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ సునీత, డాక్టర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.. ఆర్డీవో పీ మధుసూదన్




**జగిత్యాల, జూన్ 15 :** వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జగిత్యాల డివిజన్ రెవెన్యూ అధికారి పులి మధుసూదన్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 14 వ ప్రపంచ వయో వృద్ధులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను, ఆరుగురు ఉత్తమ కుమారులను, ఆరుగురు ఉత్తమ కోడళ్లను ఆర్డీవో సన్మానించారు. అనంతరం ఆర్డీవో పీ మధు చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలుశిక్షతో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టంపై అవగాహన సదస్సులు, కౌన్సిలింగ్లు నిర్వహిస్తుండడాన్ని అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ చట్టం ఉన్నా వయోవృద్ధులపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు 2016లో రాష్ట్రంలో రిటైర్డ్ ఉన్నత అధికారి పీ నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల్లో ఏర్పాటు అయిన తమ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ వయోధికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ప్రభుత్వం గుర్తించిన, కృషి చేస్తున్న ఏకైక సంస్థ అని పేర్కొన్నారు. మా అసోసియేషన్ కృషితో జగిత్యాల జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమ నిర్మాణం పూర్తయితే నిరాధారణకు గురవుతున్న వృద్ధులకు ఊరట కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, ఎన్ శ్రీనివాస్ రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎండి యాకూబ్, పూసాల ఆశోక్ రావు, కోయ్యేడ సత్యనారా యణ, పబ్బా శివానందం, గంటేది రాజ్మోహన్, లక్ష్మినారాయణ, అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, సౌడాల కమలాకర్, వెల్మల ప్రభాకర్ రావు, బీ రాజేశ్వర్, నక్క ఇంద్రయ్య, దేవేందర్ రావు, కొక్కు నారాయణ, ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, పుత్రయ్య, త్యాగరాజు, యాకూబ్ హుస్సేన్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి,వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి, సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు, రామ్ చంద్రం, సింగం భాస్కర్, పుప్పాల నర్సింగా రావు, అనుమల్ల సత్తయ్య, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ, దేవేంద్రమ్మ, బోబ్బాటి కరుణ, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్ల, వివిధ యువజన, మహిళా, ఉద్యోగుల సంఘాల పాల్గొన్నారు.

## డాక్టర్ కమలాకర్ కు బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డు





**కూకట్ పల్లి, జూన్ 15, (పీపుల్స్ న్యూస్ ) :** వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ రావు కు బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డు - 25 లభించింది. హైటెక్స్ లో జరిగిన ఈ వేడుకలలో డాక్టర్ కమలాకర్ రావు సారాధ్యంలో రాందేవ్ రావు హాస్పిటల్ లో సేవలందిస్తున్న ఐదు విభాగాల డాక్టర్లు గైనకాలజీ విభాగంలో సేవలందిస్తున్న ప్రొఫెసర్ కే ఛాయాదేవి (గైనకాలజిస్ట్), డాక్టర్ రవికుమార్ సుంకర, డాక్టర్ రాజేష్ సుంకర, డాక్టర్ సూర్య కళ, డాక్టర్ శ్వేత రెడ్డి (ఈఆర్ ఫిజిషియన్ ) లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ డాక్టర్ కమలాకర్ రావు 52 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిం చడంతో పాటు గతంలో రక్షణ రంగంలో పనిచేశారన్నారు. రాందేవ్ ఆసుపత్రి యాజ మాన్యం తరపున మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి,ధనరావు డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. డాక్టర్ కమలాకర్ కు బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డు కు ఎంపిక కావడం పట్ల రామ్ దేవ్ రావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబుతో పాటు ఇతర డాక్టర్ల బృందం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## హరితహారంపై నిర్లక్ష్యం.. కళావిహీనంగా మారిన పల్లె, బృహత్ ప్రకృతి వనాలు

**ముంబై:** అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో నిండు గర్భిణీ ప్రసవించలేకపోయింది. కడుపులోని శిశువు మరణించింది. హాస్పిటల్‌లో సర్జరీ ద్వారా శిశువును బయటకు తీశారు. మళ్లీ అంబులెన్స్ లేకపోవడంతో ఒక వ్యక్తి మరణించిన శిశువును బ్యాగులో 80 కిలోమీటర్లు మోసుకెళ్లాడు. (%ఘీఅ ఝతీతీఅవం ౕఅశ్రీశ్రీఎశతీఅ ఖీశతీ 80 ఖఎ ×అ దీఘ్రస్త్ర%) మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జోగల్వాడి గ్రామానికి చెందిన అవితా కవర్‌కు జూన్ 10న ప్రసవ నొప్పులు వచ్చాయి. అంబులెన్స్‌కు ఫోన్ చేసినప్పటికీ ఎవరూ స్పందించలేదు. జూన్ 11న కూడా అంబులెన్స్ రాకపోవడంతో ప్రైవేట్ వాహనంలో ఖోడాలా ప్రభుత్వ ఆసుపత్రికి ఆమెను తరలించారు కాగా, అవితా పరిస్థితి విషమంగా ఉండటంతో మోఖడ గ్రామీణ ఆసుపత్రికి తరలించాలని ఖోడాలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెప్పారు. రెండు గంటల తర్వాత వాహనంలో అక్కడకు చేరుకునేసరికి

## వెంకటేశ్వర ఆలయంలో శ్రవణ్ నక్షత్ర వేడుకలు.. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**కొడిమ్యాల, జూన్ 15 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రవణ నక్షత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, గోపూజ, పల్లకి సేవ, భజన, అనంతరం అన్నప్రసాదం చేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు రమేష్, ఆలయకమిటీ సభ్యులు, దాతలు, భక్తులు ,మహిళలు, ప్రజలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి : మంత్రి గడ్డం వివేకానందచెన్నూరు



**చెన్నూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం సంద్రన్ పల్లి గ్రామంలోని కెఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం, ఉచితంగా ఇసుకను అందజేస్తుందని పేర్కొన్నారు. గతంలో రూ. 5 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం 50 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తుందని వివరించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల నుంచి రూ. 2, 500 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 419 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. రైతు భీమా పథకం క్రింద 6 మంది లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, మందమర్రి మండల తహసీల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో చెరువులను చెరపడుతున్న మట్టి మాఫియా



**రామగిరి జూన్ 15:** చెరువులు, కుంటల్లో మట్టి ని తోడేస్తున్న మాఫియా గ్యాంగ్ లు ప్రభుత్వ సెలవు రోజులైన శనివారం, ఆదివారం ఈ రెండు రోజులుగాపదుల సంఖ్యలో లారీలతో మట్టిని మండలం లోని కల్వచర్ల గ్రామం వద్ద డంప్ చేస్తున్నారు. మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి గుండా లారీల్లో రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవరించడం జరుగుతుందని ఈ ప్రాంత వాసులు నుంచి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఒక వేల అధికారులు చెరువు ల్లో మట్టికి అనుమతి ఇస్తే వారి పర్యవేక్షణ లో నిర్ణయిత కొలతల ప్రకారం మాత్రమే తీసుకోవాలి. సెలవు రోజుల్లో మట్టి తరిలింపుకు ఎవరు అనుమతి ఇచ్చారానేది ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సెలవు రోజుల్లో అధికార్లు ఉండరనే నెపం తో రామగిరి మండలకు చెందిన కొందరు ఇటుక బట్టి నిర్వాహకులు ఈ అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసింది. వెంటనే జిల్లా కలెక్టర్ మట్టి అక్రమ రవాణా పై దృష్టి సారించి అక్ర మార్కులపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి : జేఏసీ డిమాండ్




**బెల్లంపల్లి :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షుడుకట్ట రాంకుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంటా చౌరస్తాలో సింగరేణి అన్వేషణ విభాగం ప్రహరీని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆటో యూనియన్‌కు కేటాయించాలని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు భోజన వసతి, మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రస్తుతం ఉన్న ఆటో స్టాండ్ స్థలాన్ని కేటాయిస్తూ అనుమతినివ్వాలని కోరారు. పట్టణంలో ఉన్న పలు ఆటో స్టాండ్ స్థలాలు కబ్జాలకు గురయ్యాయని, భవిష్యత్తులో ఆ స్థలాలు మరింతగా కబ్జా కాకుండా కలెక్టర్ చొరవ చూపాలని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని వివరించారు. కబ్జాలను అడ్డుకోకపోతే తాము రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి బస్టాండ్ వెనుక ప్రస్తుత ఆటో స్టాండ్‌ను కొంతమంది కబ్జా చేయడానికి యత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఆటో యూనియన్‌కు మంజూరు చేయాలని కోరారు.

# ఆకాశాన్నంటుతున్న అక్రమ నిర్మాణం.!

**- కార్మికుల ప్రాణాలకు భద్రత ఎక్కడ..!**
**- అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేది ఎవరు..?**
**- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది!?**

**కుత్బుల్లాపూర్ : జూన్ 15 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని మైసూర్ బేకరీ కి ఎదురుగా ఓ యజమాని అక్రమ నిర్మాణాన్ని శరవేగంగా నిర్మిస్తున్నారు. సదరు నిర్మాణదారుడుకి కేవలం %+%ం2 మాత్రమే ఉంది. కానీ నిర్మాణదారుడు మాత్రం ఓ భారీ సల్లారును నిర్మించడంతోపాటు %+%ం4 నిర్మించి కమర్షియల్ భవనంగా తీర్చిదిద్దుతున్నాడు. ప్రధాన రహదారి పక్కనే ఆకాశాన్నంటే ఎత్తయిన భవనం కనిపిస్తున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు చూపు మాత్రం దీని వైపు పడలేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అసలు అక్రమ నిర్మాణాలు కట్టడి చేయాల్సిన అధికారులకు ఆ బాధ్యత ఉందా లేదానీ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.



**కార్మికుల ప్రాణాలకు భద్రత ఎక్కడ..!**
అక్రమ నిర్మాణాలు వలన తరచు అక్కడక్కడ భవన నిర్మాణాలు వద్ద ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగప అధికారులకు ఏమాత్రం పట్టింపు లేకుండా పోతుందని ప్రజల వాపోతున్నారు. గాజులరామారం మైసూర్ బేకరీ కి ఎదురుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశంతో సదరు నిర్మాణదారుడు పదుల సంఖ్యలో కార్మికులతో రాత్రింబవళ్లు పనులు చేస్తున్నారు. ఇదిలా ఉండగా నాలుగు ఫ్లోర్లు పైన పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు భద్రతే కరువైందని స్పష్టంగా తెలుస్తోంది. కనీసం ఎలాంటి రోప్ గాని ఇతర భద్రతాపరమైన చర్యలు గాని ఏమాత్రం అక్కడ కనిపించడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే అప్పటికప్పుడు హడావిడి చేసే పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకి ఇలాంటి సంఘటనలు ఎందుకు కనబడడం లేదని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు అక్రమ నిర్మాణమును తెలిసినప్పటికీ కూడా కనీసం అక్రమ నిర్మాణం వైపు చూడకుండా వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.


**ఉన్నతాధికారులైన దృష్టి సారించాలి..!**
సర్కిల్ 26 పట్టణ ప్రణాళిక విభాగంలో పని చేస్తున్న అధికారులైతే ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వారు నిత్యం అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై అక్రమ సంపాదనకు తహతహలాడుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు సంఖ్య ఎక్కువ కావడం వలన ప్రభుత్వానికి వచ్చే వార్షిక ఆదాయం భారీ స్థాయిలో తగ్గే అవకాశం ఉందని అవగాహన వ్యక్తులు, ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి సందర్భాలలో పట్టణ ప్రణాళిక విభాగంలో ఉన్నటువంటి ఉన్నతాధికారులైన గాజులరామారంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్పెషల్ ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. లేనియెడల అక్రమ నిర్మాణాలు అంతకంతకు ఎక్కువై ప్రభుత్వానికి ఆదాయానికి భారీగా


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
03 Jun 2025 - Page 3
అక్రమ నిర్మాణాలు
- అధికారులకు లంచాలు..!
సెక్షన్ 26 డిప్యూటీ కమిషనర్ కి వాట ఎంత.! టౌన్ ప్లానింగ్ ఏసీపీకి ఎంత.!
కుత్బుల్లాపూర్ : జూన్ 2 (పీపుల్స్ న్యూస్)
అందరూ నిర్మిస్తున్నారు.. మేం కూడా నిర్మిస్తున్నాం.!

గండి పడటంతో పాటు స్థానికంగా అనేక సమస్యలు తలుపుతాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు గాజులరామారం మైసూర్ బేకరీ కి ఎదురుగా జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలకు ఉపక్రమించేలా స్పందించడంతోపాటు, ఆ భవనాలను సీజ్ చేస్తూ అక్కడ పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా ఉన్నందుకు గాను భవన యజమాని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.

## రోడ్డు తవ్వారు.. ఇలా అప్పనంగా వదిలారు

**వెల్గటూర్, జూన్ 15 :** రోడ్డును తవ్వి అప్పనంగా వదిలేశారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండపల్లి మండల కేంద్రం నుండి వెలగటూర్ మండలంలోని జగదేవ్పేట వరకు ఉన్న తారు రోడ్డును నూతనంగా నిర్మాణం చేయడానికి గత రెండు నెలల క్రితం తవ్వి వదిలేశారు. దీంతో కంకర తేలి వాహనాలు తరచూ స్కిడ్ అయి పడిపోతూ ప్రయాణికులు గాయాలపాలు అవుతున్నారు. అయినా ప్రభుత్వ పెద్దలు, సంబంధిత అధికారులు అంటి ముట్టనట్టు చోద్యం చూస్తూ ఉన్నారు. జగదేవ్ పేట కొండాపూర్ ఎండపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని



అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా రోడ్డులో ఆగు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు

## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు రూ.10 వేల ఆర్థిక భరోసా

**కోల్ సిటీ :** రామగుండం నియోజకవర్గం 42వ డివిజన్ పరిధిలో తిరుమల్ నగర్ కు చెందిన తాడురి శ్రీనివాస్ గౌడ్ చిన్న వయసులోనే అనారోగ్యంతో మరణించాడు. కుటుంబ పెద్ద మరణంతో తీవ్ర దుఃఖం లో వున్న వారి పరిస్థితిని చూసి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, తండ్రిని కోల్పోయిన ఆ చిన్నారులకు సాయాన్ని అందించాల్సిందిగా



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థన మేరకు వెంటనే స్పందించిన హరీష్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని వెంటనే ఆ కుటుంబానికి అందించాల్సిందిగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు ఆదేశించారు. దీంతో ఆ ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో పలువురు మృతుడి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు.

## విజయ్ రూపానీ మృతదేహం గుర్తింపు.. రాజ్‌కోట్‌లో అంత్యక్రియలు

**అహ్మదాబాద్** లో మూడు రోజుల క్రితం జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించారు. రూపానీ రక్తసంబంధీకుల డీఎన్ఏ తో ఘటనా స్థలంలో సేకరించిన శరీర భాగాల డీఎన్ఏ మ్యాచ్ అయ్యింది. ఆదివారం మధ్యాహ్నం 11.10 గంటలకు డీఎన్ఏ టెస్టుకు సంబంధించిన ఫలితాలు వచ్చాయి. రూపానీ మృతదేహం గుర్తించిన అధికారులు ఆదివారం మధ్యాహ్నం ఆయన కుటుంబసభ్యులకు అప్పగించారు. రాజ్‌కోట్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ



లాంఛనాలతో రూపానీ అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా గత గురువారం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం కొన్ని సెకన్లలోనే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విజయ్ రూపానీతోపాటు ఆ విమానంలో ఉన్న 241 మంది ప్రాణాలు కోల్పోయారు. రమేశ్ విశ్వాస్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే గాయాలతో బయటపడ్డారు. అదేవిధంగా విమానం బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు వైద్యులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడ్డ వారిలో కూడా పరిస్థితి విషమించి కొందరు ప్రాణాలు కోల్పోయారు. దాంతో బీజే హాస్టల్ మృతుల సంఖ్య 38కి పెరిగింది. మొత్తం మృతుల సంఖ్య 279కి చేరింది.

## చేతిపై కేసీఆర్ ఫొటో పచ్చబొట్టు.. బీఆర్ఎస్ అధినేతపై అభిమానం చాటుకున్న యువకుడ

**మునిపల్లి, జూన్ 15:** కేసీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్నాడో యువకుడు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్దగోపాలపురం గ్రామానికి చెందిన పట్వారి మహేందర్ తన ఒంటిపై కేసీఆర్ పచ్చబొట్టు వేయించుకున్నాడు. తనకు చిన్నతనం నుంచి కేసీఆర్ అంటే అభిమానమని మహేందర్ చెబుతుంటాడు. కేసీఆర్ అంటే ఎందుకు అంత ఇష్టమని ఎవరైనా అడిగితే అతను ఇచ్చే సమాధానం ఒక్కటే.. తనకు కేసీఆర్ దేవుడితో సమానమని చెబుతుంటాడు. కనిపించని దేవుళ్ల కంటే.. కేసీఆర్ అంటేనే తనకు ఎక్కువ ఇష్టమని అంటాడు. ఒక్కసారైనా కేసీఆర్ సార్‌ను కలవాలన్నది తన కోరిక అని మహేందర్ చెప్పాడు.





కేసీఆర్‌తో మహేందర్ చెబుతుంటాడు. కేసీఆర్ అంటే ఎందుకు అంత ఇష్టమని ఎవరైనా అడిగితే అతను ఇచ్చే సమాధానం ఒక్కటే.. పాటు కేటీఆర్ అంటే కూడా తనకు ఎంతో అభిమానమని మహేందర్ తెలిపాడు. అందుకే తన మెడపై కేటీఆర్ పేరును సైతం పచ్చబొట్టు వేయించుకున్నాడు.

## స్మశాన వాటికే చెత్త డంపింగ్.. పట్టించుకోని అధికారులు

**కార్పొరేషన్, జూన్ 15 :** కరీంనగర్ నగరపాలక సంస్థలో చెత్త నిర్వహణ అస్తవ్యస్థంగా మారుతోంది. నగరపాలక సంస్థలో విలీనం అయినా గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు పట్టించుకునే వారు లేకుండా పోయారు. ప్రతీ ఇంటి నుంచి తడి, పోడి చెత్తలను వేర్వురుగా సేకరించి వర్మి కంపోస్ట్?, డీఆర్‌సీసీ కేంద్రాలను తరలించి పద్ధతిగా మిగిలిన చెత్తను ప్రాసెసింగ్ చేసేందుకు బల్దియా కృషి చేయాలి. కానీ నగరపాలక సంస్థలోని పలు డివిజన్లల్లో ఈ పద్ధతిని అధికారులు ఎప్పుడో మరిచిపోయారు. సేకరించిన చెత్తను డీఆర్‌సీసీ కేంద్రాలకు పంపించి డంప్‌యార్డుకు వచ్చే చెత్తను తగ్గించాలని ఉన్నతాధికారులు చెప్పుతుంటే కింది స్థాయి అధికారులు, సిబ్బంది మాత్రం దానిని మరోలా ఆచరణలో పెడుతున్నారు. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను డంప్‌యార్డుకు పంపకుండా నగరంలో ఎక్కువగా వినియోగంలో లేని రోడ్లను ఎంచుకొని ఆ రోడ్లకు ఇరువైపుల చెత్తను పారబోసి చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు చనిపోయినా తర్వాత ప్రశాంతం అంత్యక్రియాలు చేయాల్సినా ప్రాంతాల్లోనూ చెత్త వేసి అంత్యక్రియలకు వచ్చే వారిని కూడా దుర్వాసనల్లోనే ఉండే విధంగా పరిస్థితులు నెలకున్నాయి.

## గోడ కూలి ఇద్దరు కార్మికులు మృతి



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో గోడ కూలిన) ఘటనలో ఇద్దరు కూలిలుమృతి చెందారు. విజయనగరం జిల్లా చిన్నారావు, ఎర్రిబాబు అనే ఇద్దరు కూలిలు గోడను కూల్చివేస్తుండగా ప్రమాదవశాత్తు వారి మీద పడింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసులకు సమాచారం అందించ దంతో అక్కడికి చేరుకుని మృతదేహాలను వెలికితీయించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు

## హానికి గుర్తుగా.. తోటి స్నేహితుడికి పూర్వపు విద్యార్థుల చేయూత



**చేర్యాల, జూన్ 15 :** వారంతా కలిసి చదువుకున్నారు.. తమతోపాటు కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు అనారోగ్యానికి గురి కావడంతో క్లాస్‌మేట్స్ అంతా చలించిపోయారు. తమవంతుగా స్నేహితుడికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తోటి మిత్రుడికి అందరూ కలిసి రూ.38 వేల రుపాయల ఆర్థిక సాయం అందించారు .వివరాల్లోకి వెళితే.. చేర్యాల మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ 10వ తరగతికి చెందిన గాజుల యాదగిరి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పూర్వపు విద్యార్థులు తమతో 10 సంవత్సరాలపాటు విద్యను అభ్యసించి అనారోగ్యంతో బాధపడుతున్న గాజుల యాదగిరికి తమవంతుగా చేయూతనం దించారు. గత కొన్ని మాసాల క్రితం అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న యాదగిరికి ఆదివారం ఇంటికెళ్లి ఆర్థికసహాయం అందించారు.అనారోగ్యానికి గురై పనులు చేసుకోలేని పరిస్థితులో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తోటి స్నేహితునికి తమవంతుగా తోచిన సహాయం అందించడంతో గ్రామస్థులు, పలువురు 1989-90 బ్యాచ్ విద్యార్థులను అభినందించారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు



**చేర్యాల, మే 15 :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని సుమారు 15 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగిరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరల వద్ద ప్రదక్షణలు,కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కోసం క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఈవో అన్నపూర్ణ, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు సేవలందించారు.

## గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



తెలంగాణ రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. గోదావరి -బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రాథమిక నివేదికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడాన్ని వ్యతిరేకించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 ప్రకారం ఏదైనా కొత్త ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు గోదావరి / కృష్ణా బోర్డుల అనుమతి, ఆ తర్వాత అపెక్స్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు గాని, బోర్డులకు గాని సమాచారం అందించకుండానే ఏకపక్షంగా విభజన చట్టాన్ని ఉల్లంఘించి ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు సాగుతున్నది.. త్వరలోనే ప్రాజెక్టుకు టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తున్నదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టం 2014 ను ఉల్లంఘిస్తున్న కారణంగా ఈ అంశాన్ని చర్చించడానికి తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయమని కేంద్ర జల్ శక్తి మంత్రిని కోరాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాబట్టి భేషజాలకు పోకుండా, రాజకీయాలకు తావు లేకుండా వీలైనంత త్వరలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, లేదా ప్రత్యేక శాసన సభ సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ అంశంపై ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పైన పేర్కొన్న అంశాలపై మీరు శ్రద్ధ పెట్టి తగిన చర్యలు చేపడతారని ఆశిస్తున్నానని చెప్పారు. రాజకీయాలకు తావు లేకుండా ఈ కృషిలో బీఆర్ఎస్ మీకు తోడుగా నిలబడుతుందని స్పష్టం చేశారు.ఉత్తమ్‌కు హరీశ్‌రావు రాసిన లేఖ యథాతథంగా...నమస్కారంతెలంగాణ రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రిగా పని చేస్తున్న మీకు కేంద్ర ప్రభుత్వం ద్వారా, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణ రాష్ట్ర సాగునీటి రంగానికి సాధించవలసిన కొన్ని అంశాలను మీ దృష్టికి తీసుకురావాలని తలచి ఈ లేఖ రాస్తున్నాను.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి %-% బనకచర్ల లింకు ప్రాజెక్టును సుమారు 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టి 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు వయా కృష్ణా బేసిన్ తరలించాలని తలపోసిన సంగతి, ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు సమకూర్చే విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు కూడా రాసిన సంగతి మీకు తెలిసే ఉంటుందని ఆశిస్తున్నాను. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టు ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్టుగా, కేంద్రం ఆ నివేదికను తెలంగాణ సహా అన్ని గోదావరి పరీవాహక రాష్ట్రాలకు వారి అభిప్రాయాల కోసం పంపినట్టుగా తెలుస్తున్నది.ప్రాజెక్టు ప్రాథమిక నివేదికలో పొందుపరచిన వివరాల ప్రకారం 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల రెగ్యులేటర్ కాంప్లెక్స్ కు తరలించడానికి ప్రాజెక్టును మూడు సెగ్మెంట్లుగా విభజించారు. 1. పోలవరం జలాశయం నుంచి ప్రకాశం బ్యారేజీ 2. ప్రకాశం బ్యారేజీ నుంచి 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించ తలపెట్టిన బొల్లాపల్లి కృత్రిమ జలాశయానికి 3. బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల రెగ్యులేటర్ కాంప్లెక్స్‌కుపాజెక్టు ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి సమగ్ర ప్రాజెక్టు నివేదికను (%ఆ=%) సమర్పించమని కోరడాన్ని మీరు 13.6.25 న కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు రాసిన లేఖలో తీవ్రంగా వ్యతిరేకించినందుకు, ప్రాజెక్టు పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనసాగించకుండా నిరోధించాలని కోరినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. గోదావరి-బనకచర్ల లింకు ప్రాజెక్టు వల్ల గోదావరి నదీ జలాల్లో తెలంగాణ నీటి హక్కులకు భంగం వాటిల్లనుందని సాగునీటి రంగ నిపుణులు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం %-% 2014 ప్రకారం ఏదైనా కొత్త ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు గోదావరి / కృష్ణా బోర్డుల అనుమతి, ఆ తర్వాత అపెక్స్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు గాని, బోర్డులకు గాని సమాచారం అందించకుండానే ఏకపక్షంగా విభజన చట్టాన్ని ఉల్లంఘించి ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు సాగుతున్నది. త్వరలోనే ప్రాజెక్టుకు టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టం 2014 ను ఉల్లంఘిస్తున్న కారణంగా ఈ అంశాన్ని చర్చించడానికి తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయమని కేంద్ర జల్ శక్తి మంత్రిని కోరాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాబట్టి భేషజాలకు పోకుండా, రాజకీయాలకు తావు లేకుండా వీలైనంత త్వరలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, లేదా ప్రత్యేక శాసన సభ సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ అంశంపై ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కూడా కోరుతున్నాను.గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ఆధారంగా గోదావరి జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1480 టీఎంసీల నీరు లభ్యం అవుతుందని ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి శాఖ ఇంజనీర్లు లెక్క గట్టినారు. అందులో తెలంగాణ ప్రాజెక్టులకు 969 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలోనే వివిధ జీవోల ద్వారా తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించబడినాయి. ప్రాజెక్టులకు నీటి కేటాయింపులైతే ఉన్నాయి కానీ ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం కాకపోవడం వలన, కొన్ని ప్రాజెక్టులు పాక్షికంగా నిర్మాణమైనందున వాస్తవ వినియోగం 200 టీఎంసీలకు మించలేదన్నది వాస్తవం. తెలంగాణ రాష్ట్ర సాధనా ఉద్యమానికి సాగునీటి ఆకాంక్షలే ప్రధాన చోదక శక్తిగా ఉన్నాయని మీకు తెలియనిది కాదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో గోదావరి జలాలను సంపూర్ణంగా వినియోగించుకునే లక్ష్యంతో గోదావరి బేసిన్‌లో తెలంగాణ ప్రభుత్వం అనేక భారీ ప్రాజెక్టులను చేపట్టింది. గోదావరి నదిపై సదర్ మాట్, సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ, సమ్మక్క సాగర్, సీతమ్మ సాగర్ బ్యారేజీలను, పెన్‌గంగ నదిపై చనాక కొరాట బ్యారేజీని నిర్మించింది. గోదావరి బేసిన్‌లో భూగర్భజలాలను పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం మంజీరా, మానేరు, కడెం, స్వర్ణ, హల్దీవాగు, కూడెల్లివాగు, పెద్దవాగు తదితర నదులు, వాగులపై కొత్తగా సుమారు 730 చెక్ డ్యాంలను నిర్మించింది. చెరువులను, చెక్ డ్యాంలను ప్రాజెక్టులతో అనుసంధానం చేసింది. ఎండాకాలంలో కూడా చెరువులు, చెక్ డ్యాంలలో నిండుగా నీటిని నిలిపారు. ఈ చర్యల ద్వారా గోదావరి జలాల వినియోగం గణనీయంగా 600 టీఎంసీలకు పెరిగింది. గోదావరి జలాల పూర్తి స్థాయి వినియోగానికి చేయవలసినది ఎంతో ఉంది. ముఖ్యంగా కాళేశ్వరం, సీతారామ, దేవాదుల ప్రాజెక్టుల కాలువల తవ్వకం పూర్తి చేసి గోదావరి నీటిని సంపూర్ణంగా వినియోగంలోకి తీసుకురావలసి ఉన్నది గోదావరి బేసిన్‌లో తెలంగాణకు కేటాయించిన వినియోగాలను పూర్తిగా సాధించక ముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 200 టీఎంసీల గోదావరి నీటిని తరలించడం వలన రేపటి నాడు గోదావరి ట్రిబ్యునల్ ఏర్పాటైన పక్షంలో మన నీటి హక్కులకు భంగం వాటిల్లే అవకాశం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి నుంచి 969 టీఎంసీల తెలంగాణ వాటాను వ్యతిరేకిస్తున్నే ఉన్నది. తమ వాటా 775 టీఎంసీలని వాదిస్తున్నది. గోదావరి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయమని 2023 లోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో ట్రిబ్యునల్ ఏర్పాటుకు ముందే గోదావరి- బనకచర్ల లింకు ప్రాజెక్టును అమలు చేసి 200 టీఎంసీలపై హక్కులను కోరనున్నది. దీని వల్ల ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పొందిన వాటాకు గండి ఉన్నది.తెలంగాణ ప్రాజెక్టులు మూడింటికి 1. కాళేశ్వరం అదనపు టీఎంసీ కలుపుకొని రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రాజెక్టు నివేదిక 2. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నివేదిక 3. బీఆర్ అంబేడ్కర్ వార్ధా ప్రాజెక్టు నివేదిక అనుమతుల కోసం కేంద్ర వద్ద పెండింగ్‌లో ఉన్న సంగతి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వీటికి అనుమతులు రాకుండానే, మన వినియోగాలు పూర్తి స్థాయిని అందుకోక ముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం అనుమతిస్తే తెలంగాణ ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటాయి. తెలంగాణ ప్రాజెక్టులకు చేసిన 969 టీఎంసీల నీటిపై హక్కులు స్థిరపరచుకోకుండా ఆంధ్రప్రదేశ్ చేపట్టే ఏ కొత్త ప్రాజెక్టునైనా అనుమతించడం ఆత్మహత్యా సదృశం కాగలదు.ఈ సందర్భంగా గోదావరి ట్రిబ్యునల్ అవార్డులో కీలకమైన అంశాన్ని మీ దృష్టికి తీసుకురాదలచినాను. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు %శాలాఆవజూబతీవ జ జత్రీబులవ 7 (ఖ)% ప్రకారం పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టా అవసరాలకు తరలించుకోవచ్చు. ఆ మేరకు కృష్ణా నీటిని నాగార్జునసాగర్ ఎగువన పోలవరం ప్రాజెక్టును కేంద్ర జల సంఘం అనుమతించిన రోజు నుంచే మహారాష్ట్రా 14 టీఎంసీలు, కర్ణాటక 21 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ 45 టీఎంసీలను బేసిన్‌లో ఉండే ఆయకట్టు అవసరాలకు, తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చు. రాష్ట్ర విభజన తర్వాత నాగార్జునసాగర్ ఎగువన తెలంగాణ రాష్ట్రమే ఉన్నది కనుక ఉమ్మడి ఏపీకి కేటాయించిన 45 టీఎంసీలు తెలంగాణకే చెందుతాయి. అందుకే ఈ నికర జలాలను పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించడం జరిగింది.గోదావరి అవార్డు ప్రకారం పోలవరం నుంచి 80 టీఎంసీలకు మించి గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించినట్టయితే ఆ నీటిలో కూడా అదే నిష్పత్తిలో.. అంటే 45:21:14 నిష్పత్తిలోనే కృష్ణా జలాల్లో వాటాను ఎగువ రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాలు పొందే హక్కు కలిగి ఉన్నాయి. జీబీ లింకు ప్రాజెక్టు ద్వారా ఏపీ 200 టీఎంసీల గోదావరి జలాలను పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీకి, అటునుంచి బనకచర్లకు తరలించుకుపోతున్నది కనుక పైన ప్రస్తావించిన గోదావరి అవార్డు ప్రకారం కృష్ణా జలాల్లో అదనంగా 112.5 టీఎంసీల వాటాను పొందే హక్కు తెలంగాణ రాష్ట్రానికి ఉన్నది. అప్పుడు పోలవరం నుంచి కృష్ణా బేసిన్‌కు తరలించినందుకు తెలంగాణకు కృష్ణా జలాల్లో హక్కుగా లభించే అదనపు నికర జలాల వాటా 45 112.5 = 157.50 టీఎంసీలన్నమాట. ఈ జలాలను తెలంగాణ నికర జలాల కేటాయింపులు లేని ప్రాజెక్టులకు (ఎస్ఎల్‌బీసీ40 టీఎంసీలు, కల్వకుర్తి (40 టీఎంసీలు), నెట్టెంపాడు (25 టీఎంసీలు), పాలమూరు వేటికైనా కేటాయించుకునే వెసులుబాటు తెలంగాణ ప్రభుత్వానికి ఉంటుంది. (గోదావరి ట్రిబ్యునల్ అవాం

## ఇంకా గుర్తుదొరకని విజయ్ రూపానీ మృతదేహం..
## కొనసాగుతున్న గుర్తింపు ప్రక్రియ..



**అహ్మదాబాద్:** విమాన ప్రమాదం లో మరణించిన వారి మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటివరకు కేవలం 31 మంది మృతదేహాలను మాత్రమే గుర్తించారు. గుజరాత్ (మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహాన్ని కూడా ఇంకా గుర్తించలేకపోయారు.ఇప్పటికే ఆయన రక్తసంబంధీకుల డీఎన్ఏను సేకరించిన అధికారులు ఆ డీఎన్ఏతో సరిపోలే శరీర భాగాల కోసం వెతుకుతున్నారు. అదేవిధంగా మిగతావారి మృతదేహాలను కూడా గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నది. గత గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన తర్వాత కొన్ని సెకన్లలోనే బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది.ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందికిగాను 241 మంది ప్రాణాలు కోల్పోయారు. రమేష్ విశ్వాస్ అనే ఒక వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. అదేవిధంగా హాస్టల్ భవనంలో ఉన్న వైద్యులు, సిబ్బంది కూడా 24 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో కూడా మరో 14 మంది మరణించారు. దాంతో ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 279కి చేరింది.

## కూలిన ఎయిర్ ఇండియా విమానం నిర్వహణలో మా సంస్థకు సంబంధం లేదు: టర్కీ




**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జూన్ 12న కూలిన ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం నిర్వహణలో తమ సంస్థకు సంబంధం లేదని టర్కీ తెలిపింది. ఈ అంశంపై వస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. టేకాఫ్ సమయంలో కూలిన ఎయిర్ ఇండియాకు చెందిన 'బోయింగ్ 787-8 విమానం నిర్వహణను టర్కిష్ టెక్నిక్ సంస్థ చేపట్టినట్లుగా వస్తున్న ఆరోపణలు అబద్ధమని తెలిపింది. టర్కీ, భారత్ మధ్య సంబంధాలపై ప్రజల్లో దురభిప్రాయం కలిగించే తప్పుడు సమాచారమని ఆరోపించింది.కాగా, ఎయిర్ ఇండియా, టర్కిష్ టెక్నిక్ మధ్య 2024-2025లో జరిగిన ఒప్పందాల ప్రకారం బీ777 వైడ్ బాడీ విమానాలకు ప్రత్యేకంగా నిర్వహణ సేవలు అందిస్తున్నట్లు టర్కీ ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రమాదానికి గురైన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని స్పష్టం చేసింది. 'ఈ రోజు వరకు టర్కిష్ టెక్నిక్ ఈ రకమైన ఏ ఎయిర్ ఇండియా విమానానికి నిర్వహణ బాధ్యత నిర్వహించలేదు' అని పేర్కొంది.మరోవైపు కూలిన ఎయిర్ ఇండియా విమానానికి ఏ కంపెనీ వివరాణ సర్వీస్ చేసిందో అన్నది తమకు తెలియని టర్కీ తెలిపింది. అయితే విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలో మరిన్ని ఊహాగానాలను నివారించడానికి ఆ సంస్థ పేరును వెల్లడించడంలేదని టర్కీ చెప్పింది. విషాదకరమైన విమాన ప్రమాదంపై భారత ప్రజల దుఃఖాన్ని టర్కీ ప్రజలు హృదయపూర్వకంగా పంచుకుంటున్నారని పేర్కొంది.

## ఆలయ అధికారుల వేధింపులతోనే నా కొడుకు మృతి..
## మీడియాతో ఓంకార్ తల్లి లక్ష్మి ఆరోపణ



**వేములవాడ, జూన్ 15:** వేములవాడ రాజన్న ఆలయంలోని అధికారుల వేధింపులతోనే నా కొడుకు మృతి చెందాడని ఓంకార్ తల్లి పెంట లక్ష్మి ఆరోపించారు. పెంట ఓంకార్ (32) అనే యువకుడు వేములవాడ రాజన్న ఆలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తుండగా 15 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ కుమారుడు ఇంజనీరింగ్ భాగంలోని ఇద్దరు అధికారుల వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బంధువులు కాలనీ వాసులతో కలిసి ఆమె రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయం ముందు ఆదివారం ధర్నా నిర్వహించారు.వారి సొంత పనులకు వాడుకున్న అధికారులు 15 రోజులపాటు విధులకు హాజరు కావడం లేదంటూ గైర్హాజరు వేస్తామని, ఉద్యోగంలో నుండి కూడా తొలగిస్తామని వేధింపులకు పాల్పడడమే కాకుండా రాతపూర్వకంగా క్షమాపణ పత్రం రాయించుకున్నారని ఆరోపించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై మే 30న ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లి వాపోయింది. సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి పరిపాలన కార్యాలయం ఏఈవో శ్రవణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.

## మరణించిన శిశువును.. 80 కిలోమీటర్లు బ్యాగులో మోసిన వ్యక్తి



అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం దేవర. సముద్రంపై ఆధారపడిన ప్రజల జీవితాలపై వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుంది. ఇదిలావుంటే నేడు ఈ చిత్ర దర్శకుడు కొరటాల శివ పుట్టినరోజు కావడంతో ఆయనకు పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ కూడా శివకి బర్త్‌డే విషెస్ తెలిపాడు.పుట్టినరోజు శుభాకాంక్షలు శివ!. మాట్లాడకుండానే,త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుంది. ఇదిలావుంటే నేడు మౌనంగానే తన బలాన్ని చూపించే సినిమా మేకర్ మీరు. మీరు మరెన్నో స్ఫూర్తిదాయకమైన కథలను తీయాలని, మాకు గుర్తుండిపోయే మరెన్నో మంచి క్షణాలను ఇవ్వాలని కోరుకుంటున్నాను. దేవర 2తో మళ్ళీ మీతో కలిసి ప్రయాణం చేయడానికి వేచి చూడలేకపోతున్నాను అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చాడు.

## ఇరాన్‌లోని భారత పౌరులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ



**ఇజ్రాయెల్-ఇరాన్** దేశాల మధ్య దాడులతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారతీయులకు అక్కడి రాయబార కార్యాలయం అడ్వయిజరీ జారీ చేసింది. దేశంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎవరూ భయాందోళనకు గురికావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.అదేవిధంగా భారత పౌరులు రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని అడ్వయిజరీలో పేర్కొంది. 'ఇరాన్‌లోని భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలి. అనవసర ప్రయాణాలు మానుకోవాలి. రాయబార కార్యాలయం సోషల్ మీడియా అకౌంట్లను అనుసరించాలి. స్థానిక అధికారులు సూచించిన భద్రతా నిబంధనలు పాటించాలి' అని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా తెలిపింది.అదేవిధంగా ఒక గూగుల్ ఫాం ను పోస్ట్ చేసి భారత పౌరులు తమ వివరాలను అందులో పొందుపర్చాలని సూచించింది. స్థానిక పరిస్థితులపై తాజా వివరాల కోసం ఓ టెలిగ్రామ్ లింక్‌ను షేర్ చేసింది. అదేవిధంగా హెల్ప్‌లైన్ నంబర్లను పోస్ట్ చేసింది. ఈ మధ్య ఇరాన్‌లోని అణు, ఆయుధ, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం భీకర దాడులకు పాల్పడుతోంది. దాంతో టెహ్రాన్ సైతం ప్రతీకార దాడులు చేస్తోంది.కాగా ఇరాన్ అణుకార్యక్రమాన్ని, క్షిపణి వ్యవస్థలను సమూలంగా నిర్మూలించడమే తమ ధ్యేయమని నెతన్యాహు ఇప్పటికే స్పష్టంచేశారు. ఈ ప్రయత్నంలో ఇది ఆరంభం మాత్రమేనని, మరిన్ని వైమానిక, క్షిపణి దాడులు చేపడతామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివసించే పౌరులు తక్షణమే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ దళాలు కోరాయి.

## తోటి క్లాస్ మెంట్ కు లక్ష ఇరవై ఐదు వేలు ఆర్థిక సహాయం చేసిన తోటి పూర్వపు విద్యార్థులు



**తాడిపత్రి :** తాడిపత్రిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 2004-07 బ్యాచ్ ఎంపీ.సీ పూర్వపు విద్యార్థులు చాలా రోజుల తరువాత జూన్ నెల 1వ తేదిన కలిశారు. అప్పుడు తమ క్లాస్ మేట్ కొండయ్య సంవత్సరం క్రితం హార్ట్ ఎటాక్ తో చనిపోయాడని తెలిసింది. వెంటనే కొండయ్య కుటుంబ సభ్యులను విచారించి ఈ పూర్వపు విద్యార్థులు వెంటనే కొండయ్య కుటుంబానికీ ఏమైనా ఆర్థిక సాయం చేయాలి అని సంకల్పించారు అందరూ కలిసి కట్టుగా 1,25,000 .00 రూపాయలు కొండయ్య కూతురు పేరిట పోస్ట్ ఆఫీసు లో పిక్స్ డిపాజిట్ చేసారు.కొండయ్య కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాగ రంగయ్య ప్రతాప్ రెడ్డి, ఓబులేసు వెంకట్ మళ్ళి నరేంద్ర కుల శేఖర్ జయ చంద్ర లక్ష్మి నాథ్ రమేష్ ఆది మరియు తదితర పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తో పూర్వపు విద్యార్థులు సమాజానికి మానవ సేవే మాధవ సేవఅని మంచి సందేశాన్ని ఇచ్చారు.

## కార్మిక, ప్రజా పోరాటాల నాయకుడు కామ్రేడ్ మహానంద రెడ్డి గారి సంస్మరణ సభ.సిపిఎం ఆదోని



**ఆదోని :** ఆదోని కార్మిక ప్రజాపోరాటాల నాయకు డు కామ్రేడ్ మహానంద రెడ్డి గారి సంస్మరణ సభ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళ ఆంజనేయ స్వామి కళ్యాణమండపం నందు జరిగింది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏసి శ్రీకాంత్ రెడ్డి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అశోక్ నంద రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు అజయ్ బాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మల్లికార్జున, మెట్రో షూస్ అధినేత శంకర్ రావు, తదితరులు మహానంద రెడ్డి గారి ప్రజా పోరాటాల సేవలను కొనియాడారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఆదోని పట్టణంలో ఎన్టిసి మిల్లులో కార్మికునిగా మిల్లులో సిఐటియు కార్మికుల కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై నాటి నుండి నేటి వరకు రాజీలేని పోరాటం నిర్వహిస్తూ అత్యంత పోరాట పటిమా, సిద్ధాంత నిబద్ధత, ప్రజల పట్ల అచంచలమైన విశ్వాసము కలుగినటువంటి మంచి కార్మిక సంఘం నాయకులు మహానంద రెడ్డి గారు అని వారు తెలిపారు. మేనేజ్మెంట్తో కార్మికుల హక్కులకై రాజులేని పోరాటం చేసిన అసలు సీసాలైన కార్మిక నాయకుడు, కార్మిక పక్షపాతిగా కార్మిక సమస్యలపై, నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్న మహానంద రెడ్డి గారు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరము,ఇది కార్మిక వర్గానికి తీరని లోటు మరోపక్క వీధులలో, వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయడంలో గట్టి కృషి చేయడం జరిగిందని వారు తెలిపారు. పట్టణంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పనిచేయడంలో ప్రజల మన్నలను కూడా పొందడం జరిగిందని, ఇటువంటి గొప్ప నాయకుడు మరణించడం చాలా బాధాకరం ప్రజా ఉద్యమానికి తీరని లోటు ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రామాంజనేయులు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు ,రాధాకృష్ణ, సిపిఎం పట్టణ మండల కార్యదర్శిలు లక్ష్మన్న లింగన్న, సిపిఐ పట్టణ మండల కార్యదర్శి సుదర్శన్, కలుబావి రాజు, వీరేష్,ఐఎఫ్టియు నాయకులు ఎంకప్ప ఏఐటియుసి నాయకులు ఎంకన్న, నాగరాజు, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం నాయకురాలు మన్నెమ్మ, పట్టణ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న, తిప్పన్న, వీరారెడ్డి, రామాంజనేయులు, ఉ చ్చిరప్ప,నాయకులు బి.వెంకటేష్, వీరేష్, కృష్ణమూర్తి, నాగేంద్ర,శ్రీనివాసులు, ఈరన్న, వెంకటేశులు, నాగరాజు అజీమ్ ఖాన్, వెంకటేశులు, మునెప్ప, భాష, హనుమంత రెడ్డి, పాండురంగ, అయ్యన్న, అయ్యప్ప, మరియు శాఖ కార్యదర్శిలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరూరు లో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రామ్మూర్తినాయుడు



**అనంతపురం :** రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునీతఆదేశాల మేరకురామగిరి మండలం పేరూరు గ్రామ సచివాలయ లో మార్క్ హాస్పిటల్ అనంతపురం వారి సమక్షంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని రామ్మూర్తి నాయుడు చేతుల మీదుగా కీర్తిశేషులు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసికార్యక్రమంనిర్వహించడం జరిగినది ఈ శిబిరంలో గుండెకు సంబంధించి పరీక్షలు 179 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినదిఇలాంటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పరిటాల సునీత కి తెలుగుదేశం నాయకులకు ప్రజల ఆశీస్సులు అభినందనలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రామగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ రామ్మోహన్ చౌదరి, సీనియర్నాయకులు మరియు ముఖ్యంగా పేరూరు పంచాయితీయూత్ టీం సభ్యులుపాల్గొన్నారు

## అడ్డతీగల నుండి డి భీమవరం వెళ్లే రోడ్డు విస్తరణ పెంచాలి



**అడ్డతీగల :**ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షురాలు కారు అరుణ కుమారి అడ్డతీగల గాంధీ బొమ్మ సెంటర్ నుండి డి భీమవరం మీదగా వెళ్లే కొత్త రోడ్డు విస్తరణ నిబంధన ప్రకారం పెంచాలి. అలాగే డొక్కపాలెం వెళ్లే రోడ్డు వరకు రహదారికి ఇరు వైపులా ఉన్న అక్రమ కట్టడాలు అన్ని తొలగిం చాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) అడ్డతీగల మండల అధ్యక్షురాలు కారు అరుణ కుమారి అన్నారు గాంధీ బొమ్మ సెంటర్ నుండి సీతారామ రాజు కాలనీ వరకు రోడ్డు ఇరుకుగా ఉన్నందున వాహనాలు ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురవు తున్నారు పార్కింగ్ స్థలాలు లేనందున వాహనాలు రోడ్డుపై నెలపవలసి పరిస్థితి వస్తున్నాయని అన్నారు అందువల్ల ట్రాఫిక్ జామ్ జరిగి ప్రజలకు తీవ్రంగా ఇబ్బందికి గురవు తున్నారు. అలాగే షాపు యజమానులు వాహనాలు షాపుకు అడ్డుగా ఉన్నాయని వాహన లు షాపు ఎదురుగా ఆపవద్దని వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆమె అన్నారు. వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నందున వల్ల ప్రభుత్వం నిబంధన ప్రకారం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి సీతారామరాజు కాలనీ చివరి వరకు ఉన్న అక్రమ కట్టడాలను అన్ని తక్షణమే కూల్చి వేసి ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు తొలగించాలని ఆమె అన్నారు

# మత కోసం గురు అర్జున్ దేవ్ సాహిబ్ బలిదానం

**(16 జూన్ "గురు అర్జున్ దేవ్ సాహిబ్ బలిదాన దినం" సందర్భంగా)**

సిక్కు సమాజం కోసం తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా గురు అర్జున్ దేవ్ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రతి ఏట 16 జూన్ రోజున గురు అర్జున్ దేవ్ సాహిబ్ బలిదాన దినాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించుకోవడం, ఆయన్ని స్మరించుకోవడం అనాదిగా ఆచారంగా మారింది. ఈ రోజున సిక్కుల తమ మత గ్రంథాన్ని తొలి పేజీ నుంచి తుది పేజీ వరకు పూర్తిగా చదవడం, తీపి పదార్థాలను పంచడం, ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ రేజును కేవలం విచారకర పశ్చాత్తాప దినంగానే కాకుండా అతను చూపిన బాటలో నేటి తరం నడవాలనే సందేశం కూడా దాగి ఉందని గమనించాలి.

**గురు అర్జున్ దేవ్ సాహిబ్ బలిదాన చరిత్ర:**

మాత భాని గర్భాన 15 ఏప్రిల్ 1563న జన్మించిన గురు అర్జున్ దేవ్ సిక్కుల మతానికి మార్గదర్శకత్వం వహించిన 10 మంది సిక్కు గురువుల్లో ఒకడిగా, తన 18వ ఏటనే ఐదవ సిక్కు గురువుగా గుర్తింపు పొందారు.స్వర్ణ దేవాలయానికి పునాది వేసి, నిర్మాణం చేపట్టిన గురు అర్జున్ దేవ్ తర్వాత హర్మిందర్ సాహిబ్ లో ప్రతిష్ఠించిన "ఆది గ్రంథం"లో ఆధ్యాత్మిక కవిత్వం, సంగీత రాగాలను సంకలనం చేశారు. తమ ఆదాయంలో 10 శాతం దానం చేయాలంటూ హితబోధ చేశారు.1605లో నాటి మొగుల్ చక్రవర్తి జహంగీర్ ఈ దేశాన్ని ఇస్లామిక్ సామ్రాజ్యంగా మార్చలని చేసిన ప్రయత్నాలను వ్యతిరేకించి మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ప్రజలో పలుకుబడి, నమ్మకం కలిగిన గురు అర్జున్ దేవ్ చర్యలను అడ్డుకోవడానికి జహంగీర్ 1606లో గురు అర్జున్ దేవ్‌ను బంధించి లాహోర్ జైలులో వేశారు. గురు అర్జున్ దేవ్ పైన జరిగిన హింస ఊహకందనిది. మండుతున్న వేడి ప్లేట్లపై కూర్చోబెట్టడం, శరీరంపై కాలుతున్న ఇసుక పోయడం లాంటి భయానక చర్యలను ఐదు రోజుల పాటు కొనసాగించారు. గురు అర్జున్ దేవ్‌ను రావి నది వద్దకు తీసుకువెళ్లిన తర్వాత తిరిగి ఆయన వెనక్కి రాలేదు, ఎవరికీ కన్పించలేదు. 16 జూన్ 1606న గురు అర్జున్ దేవ్ "రావి నది" సమీపాన చిత్ర హింసలకు గురై అమరత్వం పొందాడని, ఆ రోజున సిక్కుల గుమిగూడి ఊరేగింపులు, ఆరాధన వేడుకలు, శాంతియుత సమావేశాలు నిర్వహిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకోవడం తరతరాలుగా కొనసాగుతూ వస్తున్నది. మతం పట్ల గురు అర్జున్ దేవ్ సాహిబ్ చూపిన విశ్వాసం, మతం కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకపోవడం, చిత్ర హింసలు పెట్టినా మతం మారడానికి అంగీకరించక పోవడం లాంటి లక్షణాలు నేటి సిక్కు మత పౌర సమాజానికి దారి దీపాలుగా మారాలి, ఆయన త్యాగాల పునాదులపై శాంతియుత సమాజ నిర్మాణం జరగాలని ఆశిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# దేశ సుస్థిరాభివృద్ధిలో వలసదారుల కృషి

**(16 జూన్ "అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం" సందర్భంగా)**

మన తెలుగు రాష్ట్రాల్లో ఎందరో కార్మిక శ్రామిక వర్గాలు అప్పుల భారాన్ని తగ్గించుకోవడ్నికి, తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడానికి, తమ స్వగ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి దుబాయ్, సౌథీ అరేబియా లాంటి దేశాలకు కన్నీటి ధారలతో వలస వెళ్లడం చూస్తున్నాం. అదే విధంగా ఉన్నత విద్యార్హతలను కలిగిన యువత ఉన్నత ఉద్యోగాల వేటలో విదేశాలకు వలస వెళ్లడం కూడా జరుగుతుంది. ఇలాంటి వలసదారులు తాము కష్టపడి సంపాదించిన ధనాన్ని తమ ఊళ్లల్లో స్థిరపడిన కుటుంబ సభ్యులకు పంపడం ద్వారా ఆయా కుటుంబాల్లో ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల విద్య, గృహ నిర్మాణాలు, అప్పులు తీర్చడం, కుటుంబ సమగ్రాభివృద్ధి జరగడం లాంటివి తరుచుగా చూస్తున్నాం. ఇలా విదేశాల్లో లేదా స్వదేశంలో ఇతర ప్రాంతాలకు జీవనోపాధులను వెతుక్కుంటూ వలసలు వెళ్లిన అభాగ్యుల శ్రమ తమ కుటుంబాలకు ఆశా దీపాలుగా పని చేస్తున్నాయి. ఈ విధంగా వలసలు వెళ్లి సంపాదించిన డబ్బును తమ స్వంత ఊళ్లల్లో ఉన్న కుటుంబాలకు పంపించంతో ఆయా కుటుంబాలు ఆనంద ఆయురారోగ్యాలతో గడపడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట జూన్ 16న "అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం" లేదా "ఇంటర్నెషనల్ ఫ్యామిలీ రెమిటెన్సెస్ డే"ను ఘనంగా జరుగుపుకోవడం గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్నది. ఈ దినోత్సవ వేదికగా వలసదారుల శ్రమను గుర్తించడం, వారికి ప్రభుత్వ చేయూతను ఇవ్వడం, వలసదారుల యోగక్షేమాలను చూసుకోవడం, ఆర్థిక ప్రగతిలో వారి పాత్రను అవగాహన పర్చడం లాంటివి జరగాలి.

**ఒక బిలియన్ వలసదారులు - 500 బిలియన్ల చెల్లింపులు:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం నేడు ప్రపంచ వ్యాప్తంగా ఒక బిలియన్ వలసదారులు 500 బిలియన్ డాలర్ల సంపాదనను తమ కుటుంబాలకు పంపించడం, ఆ కుటుంబాల్లో పేదరికం తగ్గుతూ, వారి జీవన ప్రమాణాలు పెరగడం జరుగుతోందని గమనించారు. ఈ వలసదారుల్లో 2.58 బిలియన్ల అంతర్జాతీయ వలసదారులు, 760 మిలియన్ల స్వదేశీ వలసదారులు ఉన్నారు. వలసదారులు పంపించే డబ్బు అధికంగా గ్రామీణ కుటుంబాల ఉన్నతికి ఉపయోగపడుతున్నాయి. మెక్సికో, చైనా, ఇండియా లాంటి దేశాల్లో వలసదారులు తమ కుటుంబాలకు పంపిస్తున్న చెల్లింపులు అధికంగా ఉన్నాయని తెలుస్తున్నది. వలసదారులు పంపించే ధనంతో దాదాపు 800 మిలియన్ల కుటుంబ సభ్యులు లబ్ధి పొందుతున్నారు. పిల్లల విద్య, పేదరిక నిర్మూలన, కుటుంబ ఆరోగ్యం, పోషకాహారం, గృహ నిర్మాణాలు, కుటుంబాలకు నిలకడ రావడం, అప్పులు తీరడం, అవకాశాలు మెరుగుపడడం, గ్రామీణ అభివృద్ధికి ఊతం ఇవ్వడం ఆర్థిక అసమానతలు తగ్గడం దీర్ఘకాలిక ప్రయోజనాలు కలగడం, కుటుంబ ఆర్థిక స్థితులు బలపడడానికి ఉపయోగపడుతూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. వలసదారులు తమ స్వదేశీ కుటుంబాలకు పంపించే చిన్న మొత్తం డబ్బులను పంపినప్పటికీ ఆ మొత్తం ఆయా కుటుంబాలు మెరుగైన జీవితాలను గడపడానికి ఉపకరిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో దాదాపు 5 ట్రిలియన్ డాలర్ల వలసదారుల చెల్లింపులు తమ కుటుంబాలకు చేరడం గమనించారు. 2030 నాటి ఈ చెల్లింపులు అదనంగా దాదాపు 4.4 ట్రిలియన్లు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. తమ కుటుంబాలను, స్వగ్రామాలను, పిల్లల్ని వదిలి పొట్ట చేత పట్టుకొని విదేశాలకు లేదా తమ దేశంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఆభాగ్యులు ఒంటి పూట తింటూ, అనారోగ్యకర వాతావరణంలో సహితం జీవిస్తూ, తమ పిల్లల బంగారు భవితను స్వప్నిస్తూ, సంపాదించిన ధనాన్ని తమ స్వదేశంలో ఉన్న కుటుంబాలకు పంపించడా ద్వారా దేశాభివృద్ధిలో ఎంతగానో దోహదపడుతున్నారని గమనిస్తూ, వారి సేవలను కొనియాడుదాం, వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటూ సహకరిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఎంఐఎం కౌన్సిలర్లు గెలిస్తే నిత్యం ప్రజా సేవలో పరితపిస్తారు

**ప్రజాసేవ చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుంది..ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి**

**స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాధాన్యత ఉంటుంది**

**జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి మున్సిపల్ కౌన్సిల్లలో అధిక సంఖ్యలో ఎంఐఎంను గెలిపించాలి**

**ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**


**జగిత్యాల:-**ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లను ఎక్కువ సంఖ్యలో గెలిపిస్తే నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారం కోసం పరితపిస్తారని, ఇతర పార్టీల నాయకుల్లో, ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లకు ప్రజాసేవతో పాటు చాలా అంశాలలో ఎంతో వ్యత్యాసం ఉంటుందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో ఖిలాగడ్డ ముస్లిం ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమం, ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దీన్, సుమేరొద్దీన్ ఆజాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గులాం అహ్మద్ పలు అంశాలపై వ్యాఖ్యలు చేశారు. ప్రజాసేవ చేసినప్పుడే ప్రజల్లో ప్రజాప్రతితులకైన నాయకుల కైనా తగిన విధంగా గుర్తింపు వస్తుందని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే ఓటు ప్రజలను అడిగే హక్కు వస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ లను కలుపుకొని అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేస్తామని ప్రకటించారు. కరీంనగర్ పట్టణంలో ఎంఐఎం పార్టీ తరఫున ముస్లిం, దళిత కాలనీలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగాయన్నారు. పదవీకాలం ముగిసిన తర్వాత సైతం ఈఆరు నెలల కాలంలో వేలాదిమందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇప్పించడంలో ఎంఐఎం పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. కరీంనగర్ మాదిరిగా జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, మున్సిపల్ కౌన్సిల్లో 8 నుంచి 10 మంది ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లను గెలిపిస్తే ఆయా వార్డులను అభివృద్ధి చేస్తూ దళిత ముస్లిం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. దళిత, ముస్లిం వాడల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అలుపెరగకుండా అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఎనిమిది నుంచి పది డివిజన్లో ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లు గెలిస్తే మొదటగా చైర్మన్ కోసం పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు లేనిపక్షంలో వైస్ చైర్మన్ కచ్చితంగా ఎంఐఎం పార్టీకి దక్కుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే, మున్సిపల్,



గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, అసెంబ్లీ లలో తమ అభిమాన పార్టీ నాయకులు ప్రతినిధులుగా ఉండాలని, వారు గెలిచి కౌన్సిలర్లుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులుగా ఎమ్మెల్యేలుగా ఉంటేనే, ఎలాంటి సమస్యలైనా పరిష్కారం చేసుకొని కలలను సాకారం చేసుకోవచ్చన్నారు. ఎందుకోసం ఎంఐఎం పార్టీ సైనికులు నిత్యం ప్రజల్లో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేసినప్పుడే ఇదంతా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు యునూస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షుడు రఫీ, ప్రధాన కార్యదర్శి వాజిద్, కౌన్సిలర్ రజియుద్దీన్, నాయకులు సుమేరోద్దీన్ ఆజాద్ నౌమాన్, హాఫీజ్ ఖురేషి, అబ్దుల్ రహీం, రెహన్, నవీద్, తౌసీఫ్, హసీబ్, యాసర్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని: నార్పల ఎస్సై సాగర్ హెచ్చరిక

**అనంతపురం :** స్కూల్ పిల్లలను రవాణా చేసేవాహనాలు మంచి స్థితిలో ఉండాలని స్కూల్,లో కాలేజీ లో ఎవరైనా ర్యాగింగ్ చేసిన అమ్మాయిల మీద తప్పుడు గా ప్రవర్తిం చిన కఠిన చర్యలు తప్పవని ఎల్లప్పుడూ పిల్లల మీద తల్లిదండ్రు లు దృష్టి ఉండాలని పిల్లలు ఏం చేస్తున్నారన్నారని ప్రతిదీ శ్రద్ధ పెట్టాలని పిల్లలకి సెల్ ఫోన్లకు దూరంగా ఉంచేలా చూడాలని ఎస్సై సాగర్ సూచించారుజూన్ 12 నుంచి విద్యాసంస్థలు, పాఠశాలలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా పాఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలని,వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలని,స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి, లోపాలు సవరించుకోవాలి అని ఎస్సై సాగర్ పత్రిక ప్రకటన చేశారు.ఈ



సందర్భంగా ఎస్సై సాగర్ మాట్లాడుతూ విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు వ్యానులు ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటి నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి అన్నారు. వాహనసామర్థ్యానికిమించిపిల్లలనురవాణాచేయువద్దఅన్నారు.అతివేగంగా వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. రోడ్డు క్రాసింగ్ ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటాం.పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## ఘనంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పుట్టినరోజువేడుకలు

**అనంతపురం :** తెలుగునాడు స్టూడెంట్ పెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 45 పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు అనంతరం శింగనమల మండల కేంద్రం లో ప్రభుత్వ ఆసుపత్రి లో పెషేంట్ లకు బ్రేడ్లు, అరటిపళ్ళు పంపిణి చేసారు అలాగే బండి పరశురామ్ మాట్లాడుతూ దండు శ్రీనివాసులు గతంలో శింగనమల గ్రామస్తులకు అనేక ఆర్థిక సహాయాలు మరియు సేవ కార్యక్రమాలు చేసారన్నారు అలాగే కవుల పట్ల కళాకారుల పట్ల మంచి అవగాహన ఉన్న వ్యక్తి దండు శ్రీనివాసులు అని అడిగిన వెంటనే ఆపదలో ఉన్న వారికి పెద్ద మనసుతో ఆర్థికమైన సహాయ సహకారాలు అందిస్తూ కళాకారులకు చేయూతనిస్తూ ఆర్థికమైన సహాయం చేస్తూ కళ లను కళాకారులు ప్రోత్సహిస్తున్న మంచి వ్యక్తిదండు శ్రీనివాసులు అని శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు



కొనియాడారు కళాకారులు కూడా దండు శ్రీనివాసులు కు శ్రీ కోదండ రామా చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుళ్లాయ ప్ప మరియు జిల్లా కమిటీ దండ శ్రీనివాసులు అన్నకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమణి తెలిపారు ఇలానే దండు శ్రీనివాసులు ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమలు చేస్తూ తన పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటు న్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం లో జంగం శెట్టి నవీన్ కుమార్, దండు ప్రకాష్, కళ్ళమాడి సురేష్, బండి హరి, దాసరి నందు,నందివర్ధన్ రెడ్డి, శేష టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్త కుంట చెరువుకు

# కొత్త కళ !

- పీపుల్స్ న్యూస్ కథనాలతో ప్రభుత్వం స్పందన.
- కబ్జారాయుళ్లు పూడ్చిన మట్టిని పూడిక తీస్తున్న వైనం.!

**కుత్బుల్లాపూర్ : జూన్ 15 (పీపుల్స్ న్యూస్)**
కొత్త కుంట చెరువు ఆక్రమణకు గురవుతుందని పీపుల్స్ న్యూస్ దినపత్రిక వరుస కథనాలు ప్రచురించింది. ఎట్టకేలకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఒకవైపు, హైడ్రా అధికారులు మరోవైపు కబ్జారాయుళ్ళు డంపింగ్ చేసిన చెరువును ప్రస్తుతం పూడిక తీస్తుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమీపంలో చెరువు మాయంపై అనేకమంది ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ నేడు ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటున్నారు. ఇదంతా కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ సమీపంలో 13 ఎకరాల 4 గుంటల స్థలంలో ఉన్న కొత్త కుంట చెరువు గురించి ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**కబ్జారాయుల కబంద హస్తాలలో విలవిలాడిన చెరువు..!**
ప్రభుత్వ స్థలాలను, చెరువులను కబ్జా చేసి కోట్లకు పడగలెత్తుతున్న కబ్జారాయులకు చుక్కెదురైంది. గత కొంతకాలంగా శ్రీకృష్ణ నగర్ లో 13 ఎకరాలకు పైగా ఉన్న కొత్త కుంట చెరువును కబ్జారాయుళ్లు ఆక్రమించి ఇప్పటికే గదులను నిర్మించి క్రయవిక్రయాలను సైతం చేశారు. ఒకప్పుడు నీటితో కళకళలాడే చెరువు కబ్జారాయుళ్ల కబంధహస్తాలలో చిక్కుకొని విలవిలలాడింది. ఇదిలా ఉండగా పూర్తిగా చెరువు మాయం కావడంతో పీపుల్స్ న్యూస్ దినపత్రిక చెరువును కాపాడేందుకు అక్షర యుద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో నిత్యం వరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన అధికారులు గతంలో చెరువు ఎట్లా అయితే ఉండెనో... అలాగే చెరువును పూర్వ వైభవంలోనికి తీసుకురావడానికి మట్టిని తీసే పనిలో పడ్డాయి.


కొత్త కుంట చెరువు లో మట్టిని వెనక్కి తీస్తున్న అధికారులు.










**అక్రమ నిర్మాణాలను సైతం తొలగించేందుకు సిద్ధం..!**
కొందరు కబ్జారాయుళ్లు ఇక్కడ చెరువు ను పూడ్చి ప్లాట్లుగా మలిచి 60, 80 గజాలుగా విభజించి క్రయవిక్రయాలు జరిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం చెరువుకు పూర్వ వైభవం కల్పించేందుకు నిరంతరం పనులు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఇప్పుడు చెరువులో పూడిక తీసిన అనంతరం అధికారులు తరువాత ఆ ప్రాంతంలో వెలసిన అక్ర మ నిర్మాణాలపై ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. చెరువుకు సంబంధించిన 13 ఎకరాల పైగా ఉన్న స్థలాన్ని పూర్తిగా ప్రభుత్వస్వాధీనంచేసుకునేందుకు ఇప్పటికే సిద్ధమయింది.


పీపుల్స్ న్యూస్
కొత్త కుంటలో కోట్లు కొల్లగొట్టిన
అక్రమార్కులు !
చెరువు పూడ్చి - గదులు నిర్మించి విక్రయం.!
ఎవరికి అందాల్సిన వాటా అందడం తోనే సాధ్యమా..!?
హైడ్రా అధికారుల చర్యలు ఎప్పుడు.?


పీపుల్స్ న్యూస్
13 ఎకరాల 4 గుంటలు
మాయం !


పీపుల్స్ న్యూస్
ఒకనాడు నీటితో జలకళ..
నేడు కాంక్రీట్ జంగల్.!


పీపుల్స్ న్యూస్
కొత్త కుంట చెరువును
మరిచిన హైడ్రా..!?
అక్రమణాలు జరుగుతున్న అడ్డుకోవడంలో విఫలం.!
కోట్లు ఆర్జిస్తున్న కబ్జా రాయుళ్లు..!?

**రోడ్డున పడనున్న పేదలు..! దర్జాగా కబ్జారాయుళ్లు.!**
ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిర్మించి పేద ప్రజలకు విక్రయించు డబ్బులు దండుకున్న కబ్జారాయుళ్లు మాత్రం విలాసవంతమైన జీవితం అనుభవిస్తుంటే... ఆ ప్రాంతంలో ప్లాట్లు కొనిన పేద ప్రజలు మాత్రం రోడ్డున పడే అవకాశం ఉంది. కబ్జారాయుళ్లు పేద ప్రజలకు మాయమాటలు చెప్పి కోట్ల రూపాయలు వెనక వేసుకొని దర్జాగా ఉన్నారు. ప్రభుత్వ స్థలాలను అప్పనంగా స్వాధీనం చేసుకున్న వారిని వదిలిపెట్టకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వారిపై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేసి వారిని కటకటాలు పాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఏది ఏమైనా కొత్త కుంట చెరువులో పూడిక తీయడంపై స్థానిక ప్రజలతో పాటు, ప్రకృతి ప్రేమికులకు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సర్వేనెంబర్ 183 లో మాయమవుతున్న కుంట

**- 6 ఎకరాల 37 గుంటలలో కుంట.**
**- రోజురోజుకు కుంచించుకుపోతున్న కుంట.**
**- అధికారులు దృష్టి సారించాలని వినతి.**




**కుత్బుల్లాపూర్ : జూన్ 15 (పీపుల్స్ న్యూస్)**
కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 183 సూరారం కాలనీలోని మెహబూబ్ కుంట సమీప భవిష్యత్తులో మాయం కానుంది. 6 ఎకరాల 37 గుంటలు ఉండాల్సిన మెహబూబ్ కుంట నేడు రోజురోజుకు కుంచిన్చుకుపోతున్నట్లు స్థానిక ప్రజల పేర్కొంటున్నారు. కుంటకు ఇరువైపులా ఉన్నటువంటి వ్యక్తులు కుంటను పూడ్చి స్థలాన్ని అక్రమిస్తున్నారు. ఒకవైపు నుండి ఈ తతంగం మొత్తం జరుగుతున్నప్పటికీ ఇంతవరకు అధికారులు మెహబూబ్ కుంట వైపు తొంగిచూసినటువంటి దాఖలాలు లేవని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. నిత్యం కళకళలాడే మెహబూబ్ కుంట మాయమవుతుందని మొత్తుకుంటున్నప్పటికీ అధికారులలో చలనం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





**హైడ్రాతోనే అక్రమనకు అడ్డుకట్ట..!**
ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆయన ఆదేశాలు మేరకు ఏర్పడినటువంటి హైడ్రాతోని మెహబూబ్ కుంట ఆక్రమణకు అడ్డుకట్టపడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు ఆనుకొని కొందరికి వ్యవసాయ స్థలాలు ఉన్నాయి. పనిలో పనిగా వారే రాత్రికి రాత్రి మట్టితో చెరువును పూడ్చి ఖడీలు ముందుకు వేస్తున్నారు. రెవెన్యూ అధికారులు సైతం దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు విన్నపం


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
25 May 2025 - Page 4

చెరువును
చెర పట్టడం ఖాయం

- మాయమౌతున్న మెహబూబ్ కుంట..!
- హైడ్రా దృష్టి పెట్టాలంటున్న ప్రజలు.
- ఒక్కప్పుడు నీటితో తొణికిసలాడే కుంట.!

కుత్బుల్లాపూర్ : మే 24 (పీపుల్స్ న్యూస్)
కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలో మరో చెరువు ప్రజలకు కనిపించకుండా మాయం అయ్యే సమయం దగ్గర పడుతున్నట్లు కనిపిస్తుంది. అనేక చెరువులు కుంటలు గతంలో కబ్జాకు సంగతి తెలిసిందే.. ఇక కొత్తగా సూరారం కాలనీలోని సర్వేనెంబర్ 183 మెహబూబ్ కుంటను మాయం చేసేందుకు కొందరు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నట్లు కనిపిస్తోంది. మొత్తం 6 ఎకరాల 37 గుంటలు విస్తీర్ణంలో నిండుకుండలా తోనికి సలాడే ఈ చెరువును కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే చెరువు కొంత భాగాన్ని పూడ్చి ఫెన్సింగ్ వేసుకుంటున్న దృశ్యం కనిపిస్తోంది. స్థానికంగా ఉండే కొందరు ఏదో ఒక విధంగా చెరువును చెర పట్టడం ఖాయం గా కనిపిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్తులను అధికారులే కాపాడాలి..!
భావితరాల అవసరాల కోసం ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారుల పైనే ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో చెరువును పూడ్చి నిర్మాణాలు చేస్తున్న సంఘటనలు కంటికి కనిపిస్తున్నప్పటికీ, మరో చెరువు మాయమయ్యేందుకు సిద్ధ పడుతుండగా దానిని కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే. సూరారం కాలనీలోని సర్వేనెంబర్ 183 మహబూబ్ కుంట చెరువు సుమారు 6 ఎకరాల 37 గుంటల విస్తీర్ణంలో ఉండేది, కానీ కొందరు దానిని కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చెరువుకు సమీపంలో ఉండే కొందరు వ్యక్తులే ఈ కార్యక్రమానికి పూనుకుంటున్నట్లు తెలుస్తోంది

అధికారులు మహబూబ్ గుంటను పరిశీలించాల్సిందే..! ?

సూరారం కాలనీలోని ఉన్న మేహబూబ్ కుంటను కాపాడాలని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నారు. సర్వేనెంబర్ 183 సూరారం కాలనీలో ఉన్న మెహబూబ్ కుంట కొన్ని రోజుల తర్వాత మాయమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సినటువంటి అధికారులు తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా ముడుపులు తీసుకుంటున్నట్లు స్పష్టమైన సమాచారం ఉంది. ఇక్కడ ఉన్న మెహబూబ్ కుంట అనేక పశు పక్షాదులకు దాహార్తి తీర్చడంతో పాటు స్థానికుల అవసరాలకు సైతం ఉపయోగపడగలుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు మహబూబ్ కుంటను సర్వే చేసి ఆక్రమణకు గురైన మెహబూబ్ కుంటస్థలాన్ని మొత్తం రాబట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవేళ కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే.. ఆ బాధ్యత అధికారుల దేనిని ప్రజల స్పష్టం చేస్తున్నారు.

చేస్తున్నారు.

**ఆదిలోనే అడ్డుకుంటే మంచిది..!**

నగరంలో ఏ మూలన చూసినా ప్రభుత్వ స్థలాల ధరలు అమాంతంగా పెరిగాయి. ఇవే కొందరి అక్రమార్కులకు కోట్లు కూడా పెడుతున్నాయి. చెరువును మట్టితో పూడ్చి పెద్ద మొత్తంలో ఆక్రమణ చేసి కోట్లు ఆర్జిస్తున్న సంఘటనలు కళ్ళ ముందర కనిపిస్తూనే ఉన్నాయి. అలాంటి సంఘటన సర్వేనెంబర్ 183 లో పునరావృతం కాకుండా రాసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఆదిలోనే మహబూబ్ గుంట ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేస్తున్నారు. సుమారు 6 ఎకరాల 37 గుంటలు ఉండాల్సిన మెహబూబ్ కుంట నేడు రోజురోజుకు కుంచన్చుకుపోవడం పై ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలోనే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటే మహబూబ్ కుంట మాయం కాదని ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**ఓదెల: జూన్ 15** పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తాను తన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని,ఎంపీ ఫండ్స్ నుండి ఆలయానికి భారీ నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ,అల్లం సతీష్ , శ్రీనివాస్ గౌడ్ , బండి సది ,శ్రీధర్ , స్టేలిన్ , భిక్షపతి , ఎర్రయ్య , రవీందర్ , శ్రీనివాస్ , శివ , సజాద్ , రాజేశం , కాకా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ కళాకారుల సంఘం నూతన కమిటీ.... అధ్యక్షులుగా మేడి కార్తీక్

**కాగజ్ నగర్:జూన్ 15**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాలలో నిరుద్యోగ కళాకారుల సంఘం నూతన కమిటీ వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్వోజు వెంకన్న , రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నగిరిగంటి కిరణ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దొంగ్రి సంతోష్ పిలుపు మేరకు కొమరం భీం జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం నూతన కమిటీ అధ్యక్షులు గా మేడి కార్తీక్, ఉపాధ్యక్షులు మహ్మద్ ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి, రంటెంకి ప్రభాకర్, కోశాధికారి దుర్గం సమ్మక్క, ప్రచార కార్యదర్శి దుర్గం రాకేశ్ కార్యదర్శి కొమురం పవన్ మహరుషి, కార్యదర్శి ఇసుక , కార్యదర్శి సాధ్య ని నియమించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## నాటు సారా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు...

**కల్వకుర్తి:జూన్ 15,**కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని వెల్దండ మండలం అల్లంతోట బావి,కల్యాణి వాగుతండా,రామోజీ తండా గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్,కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సారా అమ్ముతున్న వారిపై దాడులు చేసి 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి,40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. రత్లావత్ సురేష్ కళ్యాణి వాగు తండా నుంచి గుండాల గ్రామం వరకు ప్రతి రోజు నాటు సారా సరఫరా చేయడంతో అతన్ని పట్టుకొని 16 లీటర్ల నాటు సారా తో పాటు ఒక బైక్ (స్కూటీ) ని స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి,అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు,ఎస్సై వివేక్,సిబ్బంది రఘు,నార్య,భిక్షపతి,భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి

**హనుమకొండ : జూన్ 15,** :వాహన ధ్వని కాలుష్యం నానాటికీ మితిమీరు తున్నది. ప్రత్యేకించి 'బుల్లెట్' బైక్ పునరాగమ నం తర్వాత ఈ సమస్య వికృతరూపం దాల్చింది.అందరూ గాఢనిద్రలో ఉండే అర్ధరాత్రి సమయంలో ప్రశాంతతను భగ్నం చేస్తూ బైకులు వీరవిహారం చేస్తున్నాయి. ఆ బైకులతో వచ్చే ఒరిజనల్ సైలెన్సర్లను తీసివేసి, విపరీత శబ్దాలు చేసే ప్రత్యేక సైలెన్సర్లు బిగించే కారా?నాలు అనేకచోట్ల వెలిశాయి. వాహన ధ్వని కాలుష్య సెక్షన్ 190(2), 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం బైకులతో వచ్చే సైలెన్సర్లను, హారన్లను మార్చడం నిషేధం.ధ్వని కాలుష్యాన్ని పరిమితుల్లో ఉంచడానికి అవసరమైన ఇతర నిబంధనలు ఆ చట్టం లో ఉన్నాయి.పసిపిల్లలు,వృద్ధులు,రోగులు, ఇతర ప్రజానీకం కూడా ఈ బైకుల ధ్వని కాలుష్యం

# అక్రమంగా మట్టి తరలింపు...

**రాత్రింబవాళ్ళు ఇసుక, మట్టి మొరం, అక్రమ రవాణా....**
**ఎలాంటి అనుమతులు లేకుండా**
**అక్రమ రవాణా జెసిబి, ట్రాక్టర్ లతో...**
**రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ పట్టించుకోని అధికారులు**

**బెజ్జూర్:జూన్15.** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది.మట్టి మాఫియాను పట్టించుకునే వారే లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.పలు గ్రామాలలో ప్రభుత్వ భూములు, శిఖం భూములు,పోరంబోకు భూముల్లో అక్రమంగా మట్టిని తీస్తున్నారు.ప్రాణహిత కాలువ మట్టి మొరం మాయం చేస్తున్నారు..బెజ్జూర్ మండలంలోని మార్తిడి గ్రామ శివారులో చెరువుల, పోరంబోకు,భూమిలో నుంచి అక్రమంగా మట్టిని



తరలిస్తున్నారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే గత సంవత్సరాలనుండి ఇసుక వాగుల నుండి ట్రాక్టర్లతో మట్టిని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు.జెసిబి,, ట్రాక్టర్ల యంత్రాలతో మట్టిని తీసి తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.లంబాడిగూడ గ్రామ శివారులోకెనాల్ మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది.రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ కు సమాచారం ఇచ్చినచూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. ఒక మాఫియా కు పత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రింబవాళ్ళు ఇసుక, మట్టి అక్రమా రవాణా జరిగిన పట్టించుకోవడం లేదని,ట్రాక్టర్లతో ఢీ కొట్టి కొంతమంది ప్రాణాలు పోయిన సంఘటన ఉన్నాయి.అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ మట్టి తరలింపును ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ మాఫియా పై గత ప్రభుత్వధికారుల అండ దండతో అక్రమ రవాణా చేసారని, ఈ కొత్త ప్రభుత్వంది. కారులు,ఈ మాఫియా పైఇప్పుడైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# బీసీలంతా ఐక్యం కావాలి :నక్క కాశీనాథ్ నేత

**గుర్రంపోడు: జూన్ 15** బీసీ రాజ్యాధికార సాధనే ధ్యేయంగా బీసీలందరూ కదిలి ముందుకు వెళ్లాలని మన ఆలోచన సాధన సమితి నల్లగొండ జిల్లా నాయకు లు నక్క కాశీనాథ్ నేత పిలుపునిచ్చారు.ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ.. మన దేశ పార్లమెంటులో గాని రాష్ట్ర అసెంబ్లీలో గాని బీసీ ఎంపీలు ఎమ్మెల్యేలు తక్కువ సంఖ్యలో ఉన్నారని మన రాష్ట్రంలో బీసీ జనాభా అధికంగా ఉన్నప్పటికీ కేవలం జనాభా అత్యల్పంగా ఉన్న అగ్రకులాల వారే ఎక్కువమంది ఎమ్మెల్యేలుగా ఉన్నారని అన్నారు.బీసీ కులాలు కేవలం ఉత్పత్తి కులాలుగా పనిచేస్తున్నాయని ఈ ఆలోచన విధానాన్ని మానుకొని బీసీలందరూ చైతన్యవంతంగా మారి ఎన్నికలలో పోటీ చేసి బీసీ రాజ్యాధికార సాధన దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. జూన్ 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాలలో మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కం ణ కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడు మండలంలోని వట్టి కోడు,పిట్టలగూడెం,గుర్రంపోడు మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిరందాసు అంజయ్య నేత,నక్క రమాదేవి నేత,తిరందాసు నరసింహ నేత, వనమాల మహేందర్, రావుల వెంకటనారాయణ గౌడ్,దోటి గణేష్ యాదవ్,ఇటికాల నగేష్ నాయి,కంచనపల్లి లక్ష్మణాచారి, చేపూరి జగన్,ఎరుకల శంకర్



గౌడ్,చేపూరి సత్యనారాయణ చారి,మంటిపల్లి పెద్దులు, మంటిపల్లి లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామసభలు

**గార్ల: జూన్ 15,** భారత ప్రభుత్వంలోని 17 మంత్రిత్వ శాఖల ద్వార 25 రకాలైన పథకాల గురించి గిరిజన జాతుల వారికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ ద్వారా ధర్తీ జనజాతీయ గ్రామ ఉత్కర్స్ అబియన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుండి 30 తారీఖు వరకు బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన సదస్సు, గ్రామసభలు ఏర్పాటు చేయబడుతుంది. ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిన్న బంజారా క్లస్టర్లోని గ్రామాలైన చిన్న బంజారా తండా, కేలోత్ తండా, సరిహద్దు తండా, కట్టుకుంటా తండాలా గ్రామ ప్రజలు చిన్న బంజారా గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమలను ఉద్దేశించి, అవగాహన కల్పిస్తూ బంజారా సేవా సమితి వ్యవస్థాపకులు, అధ్యక్షులు జోగ్రామ్ తేజావత్, సేవా సమితి మేనేజర్ బానోత్ సేన , చిన్న బంజారా గ్రామ పెద్దలు ఈ పథకాల గురించి వివరించరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సహాయం చేయడానికి చిన్న బంజారా క్లస్టర్లో ఐదుగురు సభ్యు లతో కూడిన కమిటీని ఎన్నుకుంది. అనంతరం గ్రామాల్లో తిరిగి నిరుపేద కుటుంబాల ఇళ్లను సందర్శించి ప్రభుత్వం ద్వారా వారికి ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. బంజారా సేవా సమితి అన్నివేళలా మీ తోడు ఉండి గ్రామాలు అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటుందని జోగ్రామ్ తేజావత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవ సమితి సభ్యులు, చిన్న బంజారా క్లస్టర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అరుణాచల క్షేత్ర విశిష్టత తెలుసా!

అరుణాచలం భారతదేశ వ్యాప్తంగా ప్రజలకు తెలిసిన శైవ క్షేత్రం. కేవలం భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు, శైవ భక్తులకు అరుణాచల క్షేత్రం గురించి తెలిసే ఉంటుంది. చాలా మందికి అరుణాచలంలో శివుడు వెలసి ఉన్నాడని తెలుసు. కానీ ఆ క్షేత్ర విశిష్టత తెలిసిన వారు మాత్రం కొందరే ఉంటారు. అరుణాచల క్షేత్రంలోకి ఆ శివుడి అనుమతి లేనిదే అడుగు పెట్టలేరని, ఆ స్వామి దర్శనం జరగదని అంటుంటారు. అదే విధంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు చాలా విశిష్టత ఉంది. ఇంతకీ అరుణాచల చరిత్ర ఏంటి? ఈ పుణ్యక్షేత్ర దర్శనం వల్ల జరిగేదేంటి? తెలుసుకుంటే శివుడు పంచభూతాలను ఆవరించుకుని ఉంటాడు. దీనికి తగ్గట్టే పంచభూతాలలో ఒక్కో స్వరూపానికి గుర్తుగా ఒక్కో చోట శివ లింగాలు వెలసాయి. ఇవి కూడా స్వయంభూ లింగాలే. పంచభూతాలలో అగ్ని కూడా ఒకటి. ఆ అగ్నికి ప్రతిరూపంగా అగ్నిలింగంగా శివుడు అవతరించిన పవిత్ర ప్రదేశమే అరుణాచలం. అరుణాచల గిరి ప్రదక్షిణ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయని పురణాలు చెబుతున్నాయి. పంచ భూత



శివలింగ క్షేత్రమైన అరుణాచలంలో అరుణ గిరినే సాక్షాత్తూ దైవస్వరూపంగా భావిస్తారు.

**అరుణగిరి ప్రదక్షిణ చేస్తే..**

అరుణాచలం దర్శించే చాలా మంది అరుణగిరి ప్రదక్షిణ చేస్తుంటారు. అరుణగిరి ప్రదక్షిణ చేస్తే సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడి చుట్టూ ప్రదక్షిణం చేసినట్టు అని చెబుతారు. ఈ గిరి ప్రదక్షిణలో మరొక ప్రత్యేకత ఉంది. ఈ ప్రదక్షిణలో వేసే ప్రతి అడుగు కూడా జన్మజన్మల పాపాలను కడిగేస్తుందట. చాలామంది అరుణాచల క్షేత్రం దర్శించినప్పుడు అరుణగిరి ప్రదక్షిణ చేస్తారు. మరికొందరు మాత్రం పౌర్ణమి తిథి చూసుకుని మరీ ఈ క్షేత్రాన్ని దర్శించి గిరి ప్రదక్షిణ చేస్తారు.గిరి ప్రదక్షిణ చేసే సమయంలో చాలా శివలింగాల దర్శనం జరుగుతుంది. వీటిలో ఇంద్రలింగం, అగ్నిలింగం, యమ లింగం, నైఋతి లింగం,వరుణ లింగం, వాయు లింగం, కుబేర లింగం, ఈశాన్య లింగం అనే ఎనిమిది లింగాలతో పాటు అనేక ఇతర దేవాలయాలను, తీర్థాలను కూడా దర్శనం చేసుకోవచ్చు.చాలామందికి తెలియని విషయం ఏమిటంటే.. సిద్ధులు.. (అంటే అష్టసిద్ధులు పొందిన వారు, దైవిక శక్తులు సాధించిన వారు), యతీశ్వరులు..(అంటే ముల్లోకాలను జయించిన వారట. ముల్లోకాలు అంటే భూ లోకం, స్వర్గలోకం, భువనం. ఈ మూడు లోకాలలో ఉన్న సుఖాలను తుచ్ఛప్రాయంగా వదిలేసిన వారు, కఠిన సాధన చేసే వారు యతీశ్వరులుగా పిలవబడతారని పురాణ కథనాలు చెబుతున్నాయి.) అరుణగిరి ప్రదక్షిణ కు, దర్శనానికి వస్తారని చెబుతుం టారు. అరుణాచల దర్శనం చేసుకోలేక పోతున్నామని బాధపడేవారు కేవలం అరుణాచల స్మరణంతోనే ముక్తిని పొందుతారని చెబుతుం టారు. ఆ అరుణాచల పరమేశ్వరుడిని అరుణా చల శివ, అరుణాచల శివ అని ధ్యానించి నంతనే జన్మజన్మల పాపాలు నశిస్తాయని చెబుతారు. జీవితంలో ఒక్కసారి అయినా అరుణాచల దర్శనం చేసుకోవాలని కూడా అంటారు.

# పాకిస్తాన్‌లో శక్తిపీఠం - హింగ్‌లాజ్ మాత!

గోపీచంద్ కథానాయకుడుగా వచ్చిన సాహసం సినిమా గుర్తుండే ఉంటుంది. ఇందులో హీరోయిన్ (తాప్సీ) పరమభక్తురాలు. ఎన్ని కష్టనష్టాలకు ఓర్చుకునైనా పాకిస్తాన్‌లో ఉన్న 'హింగ్‌లాజ్ మాత' శక్తిపీఠాన్ని చేరుకోవాలన్న ఆశయంతో ఉంటుంది. కథానాయకుడు మరో ఆశయంతో ఆమెకు తోడుగా బయల్దేం తాడనుకోండి. ఇంతకీ ఎవరీ హింగ్‌లాజ్ మాత. శక్తిపీఠాలలో ఆమె స్థానం ఏమిటి! సతీదేవి శరీరభాగాలు పడిన శక్తిపీఠాలు 18 అని అందరికీ తెలిసిందే. కానీ వేర్వేరు గ్రంథాలలో ఈ సంఖ్య వేర్వేరుగా కనిపిస్తుంది. 4, 51, 55, 108... ఇలా వేర్వేరుగా ఈ శక్తిపీఠాలను పేర్కొంటారు. చాలా సందర్భాలలో వాటిలో 'హింగ్‌లాజ్‌దేవి' ని కూడా ఓ శక్తిపీఠంగా పేర్కొనడం గమనిం చవచ్చు. పాకిస్తాన్‌లోని కరాచీకి దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో, బలూచిస్తాన్ అనే ప్రాంతంలో ఉన్నదే ఈ హింగ్‌లాజ్ దేవి ఆలయం. స్థలపురాణం ప్రకారం ఇక్కడ అమ్మవారి తలలోని కొంత భాగం పడింది. అందుకే ఇక్కడి మూర్తికి ఒక రూపు అంటూ ఉండదు. ఒక చిన్నగుహలో మట్టితో చేసిన పీఠం మీద సింధూరం పులిమిన ఒక రాయి



మాత్రమే భక్తులకు కనిపిస్తుంది. సంస్కృతంలో సింధూరాన్ని 'హింగళము' అని పిలుస్తారు. అలా ఈ దేవికి హింగ్‌లాజ్‌మాత అన్న పేరు వచ్చిందని అంటారు. మరో ఐతిహ్యం ప్రకారం ఒకప్పుడు హింగులుడనే రాక్షసుడు ప్రజలను పీడిస్తూ ఉండేవాడు. అతన్ని సంహరించేందుకు సాక్షాత్తు అమ్మవారే అవతరించారు. ఆ అమ్మ వారి నుంచి తప్పించుకుంటూ హింగులు డు ఈ గుహలోకి ప్రవేశించాడు. అతని వెనకే గుహలోకి వెళ్లిన అమ్మవారు, హింగులుడిని సంహరించారు. అలా అమ్మవారికి హింగ్‌లాజ్ దేవి అన్న పేరు స్థిరపడింది. హింగ్‌లాజ్‌దేవి ఆలయం ఇరుకైన లోయల మధ్య ఉంటుంది. ఒకప్పుడు ఈ ఆలయాన్ని చేరుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చేది. కానీ పెరిగిన సదుపాయాల దృష్ట్యా ఇప్పుడంత కష్టపడనవసరం లేదు. దాంతో నిరంతరం ఈ ఆలయం భక్తులతో సందడిగానే ఉంటుంది. ఇక ఏప్రిల్ నెలలో నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల సమయం లో అయితే... భక్తుల తాకిడి ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి అనారోగ్యం వచ్చినా, ఆపద ఏర్పడినా... హింగ్‌లాజ్ మాత ఆశీస్సులతో అవి తొలగిపోతాయని ఓ నమ్మకం. అందుకే ఎక్కడెక్కడి నుంచో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. పైగా క్షత్రియులలో కొన్ని శాఖల వారికి ఈ తల్లి కులదైవం. పరశు రాముడు క్షత్రియులందరినీ హతమారుస్తున్న సమయంలో హింగ్‌లాజ్‌దేవి కొందరు క్షత్రియులను రక్షించిందట. అందుకని వారి వారసులు ఇప్పటికీ ఆ తల్లిని కొలుస్తూ ఉంటారు. హింగ్‌లాజ్‌దేవిని హిందువులు కొలవడం సరే! కానీ ముస్లింలు కూడా ఈ తల్లిని ఆరాధించడం ఓ విశేషం. వారంతా ఈ ఆలయాన్ని 'నానీ కీ మందిర్' అని పిలుస్తారు. ఈ తల్లికి కాషాయపు వస్త్రాలు, అగరొత్తులు అందిస్తారు. స్థానికులలో ఇలాంటి భక్తి ఉండబట్టే... పాకిస్తాన్‌లో ఇతర దేవాలయాలన్నీ కాలగర్భంలో కలిసిపోయినా 'హింగ్‌లాజ్ మాత' ఆలయం మాత్రం ఇంకా చెక్కు చెదరకుండానే ఉంది.

## గుడికి వెళ్లి దేవుడి దర్శనం చేసుకోకపోతే ఏం జరుగుతుందో తెలుసా!

రోజంతా ఏమి చేస్తున్నా, దైవాన్ని ఆశ్రయించి చేయాలి. అన్ని పనులూ ఆయనవే అనే భావంతో చేస్తే ఫలితం లభిస్తుంది. చేసే పనినే సేవగా పరిగణిస్తే ఆ దేవుడి అనుగ్రహానికి అనుకూలమవుతుంది.
ఇందుకు ఉదాహరణగా కింది కథ నిలుస్తుంది దక్షిణ భారతదేశంలో ఒక పంచముడు, శివుడికి డమరుకాలు తయారు చేసేవాడు. ఎంతో కాలంగా తన ఇష్టదైవమైన శివుణ్ణి స్మరిస్తూ తన పనిని తను చేసుకుంటూ ఉండేవాడు. అయినప్పటికీ అతడికి శివదర్శనం కాలేదు. అందుకు అతడు చాలా ఆవేదన చెందేవాడు. ఒకరోజు శివాలయానికి వెళ్ళాడు. అతడు పంచముడు కావడం వల్ల పూజారి ఆలయం లోనికి అనుమతించలేదు. అందువల్ల అతడు ఆలయ ప్రధాన ద్వారం వద్ద నిలబడి శివుణ్ణి ప్రార్థించాడు. అలా ద్వారం ఎదుట నిలబడ వున్న పంచముణ్ణి చూసి పూజారి అతణ్ణి దుడ్డుకఱ్ఱతో కొట్టాడు. అప్పుడు అతడు స్పృహ తప్పి పడిపోయాడు.అతడు అలా స్పృహ




కోల్పోగానే దేవాలయ ప్రధాన ద్వారం మూసు కొనిపోయింది. ఎంత మంది ప్రయత్నించినా ఆ ద్వారాన్ని తెరవలేక పోయారు. అప్పుడు "మీరు నా భక్తుణ్ణి కొట్టి స్పృహ తప్పేలా చేశారు. అందుకే ద్వారం మూతబడింది. అతడిని ఇక్కడకు తీసుకొని రండి" అని శివుని గంభీర వాణి వినిపించింది. పూజారులు ఆ భక్తుణ్ణి ఆలయం దగ్గరకు తీసుకు వచ్చారు. వెంటనే ద్వారాలు వాటంతట అవే తెరుచుకున్నాయి. డమరుకాలు తయారు చేసే ఆ భక్తుడు నటరాజస్వామిని దర్శించాడు. తరువాత ప్రాణాలు విడిచి ఆయనలో ఐక్యమయ్యాడు. కాబట్టి, భగవద్దర్శనానికి కావలసింది మనది ఏ కులమో, ఏ పని చేస్తున్నామో అన్నది ముఖ్యం కాదు. ఉన్నత కులానికి చెందినవాడైనా, నిమ్నజాతికి చెందిన వాడైనా భగవంతునిపై మనస్సు లగ్నం చేసి తన కర్తవ్యాన్ని నిర్వర్తించేవాడే భగవద్దర్శనానికి అర్హుడు. మనం చేస్తున్న పని ఏ భావంతో చేస్తున్నామన్నది ముఖ్యం. పూజ కోసం పూలు తెంపుతాం, భగవంతుని కోసం దండలు కడతాం, జపం చేస్తాం. ఇవన్నీ యాంత్రికంగా చేయడం వల్ల మనకు నిజమైన ఆనందం లభించదు. భగవంతుడు కూడా మెచ్చుడు. ఎవరి పనిని వారు చేస్తూ భగవంతుణ్ణి "తండ్రీ! ఎలాంటి జన్మ ప్రసాదించినా సరే, నీ పాదారవిందాల పట్ల భక్తివిశ్వాసాలు కలిగి ఉండేలా చేయి" అని నిత్యం ప్రార్థించాలి. అలా ప్రార్థన చేస్తూ మన స్వధర్మాన్ని నిర్వర్తిస్తేనే ఆ భగవంతుని అనుగ్రహం కూడా లభిస్తుంది.

# గోల్డెన్ టెంపుల్ నిజంగా స్వర్ణ దేవాలయమా!

స్వర్ణ తాపడంతో కప్పబడిన దేవాలయం అందుకే గోల్డెన్ టెంపుల్ అని దీనికి పేరు. గోల్డెన్ టెంపుల్ దేశ విదేశాల్లో ఖ్యాతి గడించిన ముఖ్యమైన దేవాలయం. ఈ స్వర్ణ దేవాలయం చరిత్ర ఏమిటి..? స్వర్ణ దేవాలయం నిజంగా స్వర్ణ దేవాలయమా? తెలుసుకుందాం.
"ఇక్ ఓంకార్ సత్నామ్" ఈ ప్రసిద్ధ సిక్కు ప్రార్థన వినగానే, ముందుగా గుర్తుకు వచ్చేది పవిత్రమైన స్వర్ణ దేవాలయం. భారతదేశంలోని పంజాబ్ నడిబొడ్డున, స్వర్ణకాంతులతో మెరిసే గోల్డెన్ టెంపుల్ అమృత్‌సర్‌లో ఉంది. గోల్డెన్ టెంపుల్, సిక్కు మత ప్రజల యొక్క మతపరమైన పవిత్ర ఆలయం. దాని అందం, ఆధ్యాత్మిక ఆకర్షణ %ా%ప్రతి సంవత్సరం మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. గోల్డెన్ టెంపుల్ సిక్కుసమాజ విలువలు, సంస్కృతికి సంబంధించిన అంతర్దృష్టిని అందించే మనోహరమైన చరిత్ర, నిర్మాణ శైలిని కలిగి ఉంటుంది. గోల్డెన్ టెంపుల్ గురించి అనేక సిద్ధాంతాలు, కథలు ఉన్నాయి. అవి ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**గోల్డెన్ టెంపుల్ చరిత్ర :**

గోల్డెన్ టెంపుల్ గొప్ప చరిత్ర కలిగిన మతపరమైన ప్రదేశం. 16వ శతాబ్దంలో 1581లో గురు అర్జన్ దేవ్ గోల్డెన్ టెంపుల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ఆలయాన్ని సందర్శించవచ్చు. ఆలయంలోకి ప్రవేశించే ముందు అహాన్ని



పక్కనపెట్టి వినయాన్ని ప్రోత్సహించడానికి అతను నగరం కంటే తక్కువ స్థాయిలో ఉన్న ప్రాంతంలో గురుద్వారాను నిర్మించారు. ఆది గ్రంథాన్ని కూడా అక్కడే ఉంచారు. ఇది గోల్డెన్ టెంపుల్ యొక్క మొదటి వెర్షన్, ఇది మొదట్లో కేవలం ఇటుకలతో తయారు నిర్మించారు. తర్వాత మొఘల్, ఆఫ్ఘన్ ఆక్రమణలకు గురైంది. వారి పాలనలో ఈ దేవాలయం ధ్వంసం అయ్యింది.1800 వ దశకంలో, మహారాజా రంజిత్ సింగ్ సిక్కు సామ్రాజ్యాన్ని స్థాపించాడు. గోల్డెన్ టెంపుల్‌ను పాలరాయి, రాగి రేకులతో పునర్నిర్మించాడు. అప్పట్లోనే గర్భగుడికి బంగారు పూతని ఇచ్చాడు.

**ప్రపంచంలోనే అతిపెద్ద లంగర్ సర్వీస్ :**

గోల్డెన్ టెంపుల్, లేదా హర్మిందర్ సాహిబ్ టెంపుల్, భారతదేశంలో అత్యధికంగా సందర్శించే ప్రార్థనా స్థలాలలో ఒకటి. ఇక్కడ ఆలయంలో రోజుకు 60,000 మందికి లంగర్ లేదా అని పిలిచే ఇక్కడ ఆహారాన్ని అందిస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో లక్ష మందికి పైగా సందర్శకులకు భోజనాన్ని అందిస్తుంది. ఇంకో ప్రత్యేకత ఏంటంటే ఇక్కడ కుల, మత, పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరూ నేలపై కూర్చుండి భోజనం చేస్తారు.

**గోల్డెన్ టెంపుల్ అసలు బంగారు వెర్షన్ కాదు :**

మొదట్లో గోల్డెన్ టెంపుల్ ను పాలరాతితో నిర్మించారు. తర్వాతి కాలంలో బంగారంతో అలంకరించారు. అయితే, ఆలయానికి బంగారం ఒకే సమయంలో పూత పూయ బడలేదు.

# అయోధ్య రామయ్య అక్షింతలు ఏం చేయాలి? ఏం చేస్తే ఎలాంటి ఫలితాలుంటాయంటే..!

కనివినీ ఎరుగని అద్భుత ఘట్టం రామ మందిర నిర్మాణంతో సాధ్యమైంది. త్రేతాయుగం ముగిసిన కోటి 60లక్షల ఏళ్ల తరువాత.. కలియుగం ప్రారంభమైన 6వేల ఏళ్ల తరువాత రామ మందిర నిర్మాణం సాధ్యమైంది. ప్రతిష్ట కూడా అత్యంత వైభోగంగా జరిగింది. ఈ పాటికే దేశంలో గ్రామ గ్రామానికి ఆ శ్రీరామ చంద్రుని పవిత్రమైన అక్షింతలు ఇంటింటికీ చేరుకుని ఉంటాయి. అయితే ఈ అక్షింతలు ఏమి చెయ్యాలో చాలామందికి తెలియదు. దేవుడి అక్షింతలు కాబట్టి వాటిని నెత్తిన వేసుకుని దేవుడికి దణ్ణం పెట్టుకోవడమో.. లేక దేవుడి గదిలో ఉంచడమో చేస్తుంటారు. అయితే ఈ అక్షింతలను ఉపయోగించే విధానం గురించి పండితులు వివరించారు. అయోధ్య రాముని పవిత్రమైన అక్షింతలు ప్రతి ఇంటికి



చేరుకుని ఉంటాయి. సాధారణంగా పసుపు అక్షింతలు జ్యోతిష్య శాస్త్ర ప్రకారం పసుపు అక్షింతలు శుక్రగ్రహానికి చిహ్నంగా భావిస్తారు. ఈ అక్షింతలను ఇంట్లో భద్రపరిస్తే లక్ష్మీదేవి ఆ ఇంట కొలువై ఉంటుందట. అయోధ్య రామ అక్షింతలను ఎర్రని వస్త్రంలో కట్టి దేవుడి గదిలో భద్రపరచాలి. ఇలా చేస్తే లక్ష్మీ దేవి ఇంటికి వచ్చే మార్గం తెరచుకుంటుంది. అంతే కాదు ఈ అక్షింతలు ఇంట్లో ఉన్నంత కాలం ఇంట్లో ఏ అడ్డంకులు ఉండవని చెబుతున్నారు.

**శ్రీరామ అక్షింతలు ఎప్పుడు ఎలా ఉపయోగించొచ్చంటే..** శ్రీ రామ అక్షింతలను శుభకార్యాలలో ఉపయోగించవచ్చు. ఇలా ఉపయోగిస్తే ఆ శుభకార్యం విజయవంతమవ డమే కాకుండా ఇంటిల్లిపాదికీ మేలు చేస్తుంది. ఈ అక్షింతలను నైవేద్యంగా తయారుచేసి ఇంటిల్లిపాది తినవచ్చు.ఇక ఇంట్లో ఐశ్వర్యం, సంతోషం ఉండాలన్నా, ఇంట్లో ఇబ్బందులన్నీ తొలగిపోవాలన్నా ఈ అక్షింత లను ఎర్రని వస్త్రంలో భద్రపరచి ఇంట్లో జాగ్రత్తగా ఉంచాలి. ఈ అక్షింతలను పర్సుల్లో కూడా ఉంచుకోవచ్చుట. దీనివల్ల డబ్బుకు ఎలాంటి కొరత ఉండదని కొందరు చెబుతున్నారు.

# పంచరంగ క్షేత్రాల గురించి విన్నారా!

జలం ఏ పాత్రలోకి ఒంపితే, ఆ రూపాన్ని పొందుతుంది. భగవంతుడు కూడా అంతే! భక్తులు ఏ రూపంలో ఆయనను కొలుచు కోవాలనుకుంటే.... ఆ రూపంలోకి ఇమిడి పోతాడు. అలా ఆదిశేషుని మీద శయనించే విష్ణుమూర్తిని, రంగనాథస్వామిగా కొల్చుకో వడం కద్దు. దక్షిణాదిన ఈ రంగనాథ స్వామి ఆలయాలు చాలానే కనిపిస్తాయి. వాటిలో పంచరంగ క్షేత్రాల గురించి చెప్పుకోవాల్సిందే. కావేరీ తీరాన వెలసిన ఈ పంచరంగ క్షేత్రాలు తమిళ, కన్నడ ప్రజలకు చాలా ప్రత్యేకం. ఆ పంచరంగ క్షేత్రాల వివరాలు ఇవి

**శ్రీరంగపట్నం :** ఈ పేరు వినగానే మనకు టిప్పు సుల్తాన్ కథలే గుర్తుకువస్తాయి. టిప్పు రాజ్యానికి రాజధానిగా సాగిన ఈ పట్నానికి ఆ పేరే అందులోని రంగనాథుని ఆలయం మీదు గా వచ్చింది. ఇక్కడి శ్రీదేవి, భూదేవి సహిత రంగనాథుని ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. పశ్చిమ గాంగేయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి టిప్పు సుల్తాన్ సహా కర్ణాటక ప్రాంతాన్ని ఏలిన రాజులంతా ఈ స్వామి అనుగ్రహం కోసం ప్రార్థించినవారే!

**తిరుప్పునగర్ :** తమిళనాడులోని తిరుచిరాపల్లికి సమీపంలో ఉందీ గ్రామం. ఇందులోని స్వామి పేరు 'అప్పకుడతాన్ పెరుమాళ్'. ఇక్కడ ఉభమన్యు అనే రాజుకి విష్ణుమూర్తి ఒక ముని వాని రూపంలో దర్శనమిచ్చాడట. ఆయనకు ఎంత ఆహారాన్ని అందించినా ఆకలి తీరలేదట.



చివరికి పరాశర మహర్షి సూచనతో భక్తితో అప్పాలని అందించినప్పుడే తృప్తి లభించిందట. అప్పటి నుంచి ఈ స్వామికి అప్పకుడతాన్ స్వామి అని పేరు. పంచరంగ క్షేత్రాలలోనే కాకుండా వైష్ణవుల 108 దివ్యదేశాలలో ఒకటిగా కూడా ఈ ఆలయాన్ని ఎంచుతారు.

**కుంబకోణం :** ఒకప్పుడు హేమ రుషి అనే ఆయన సాక్షాత్తు లక్ష్మీదేవి తన కుమార్తెగా జన్మించాలని తపస్సుని ఆచరించాడట. దాంతో లక్ష్మీదేవి ఒక తటాకంలోని కలువల నుంచి ఉద్భవించింది. అలా అవతరించిన లక్ష్మీదేవిని కోమలవల్లి అన్న పేరుతో కొలుచుకున్నారు. లక్ష్మీదేవి చెంత ఆ విష్ణుమూర్తి కూడా ఉండాల్సిందే కదా! ఆయన కూడా భువికి అవతరించాడు. ఇలా అవతరించిన స్వామిని అరవముదన్ లేదా సారంగపాణి అని పిల్చుకుంటారు.

**మయిలదుతురై :** చంద్రుని తపస్సుకి మెచ్చి ఆ విష్ణుమూర్తి అవతరించిన చోటు ఇది. పరాకల్ అనే ఆళ్వారుని భక్తికి మెచ్చి స్వామివారు ఇక్కడే స్థిరపడిపోయారట. అలా చూసుకున్నా ఈ ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉన్నట్లు తోస్తుంది. ఇక్కడి స్వామి పేరు 'పరిమళ పెరుమాళ్'. వైష్ణవుల 108 దివ్యదేశాలలో ఒకటైన ఈ ఆలయానికి మరో విశిష్టత కూడా ఉంది. ఈ స్వామివారి అనుగ్రహంతోనే నాదస్వరం ఒక సంగీత వాయిద్యంగా రూపుదిద్దుకుందని చెబుతారు.

**శ్రీరంగం :** పంచరంగ క్షేత్రాలలో శ్రీరంగాన్ని ఆద్యరంగం (చివరి క్షేత్రం)గా పిలుస్తారు. కానీ అన్నింటిలోకీ ప్రముఖమైనది ఈ ఆలయమే! విష్ణుమూర్తి చేతిలో ఉన్న శంఖురూపంలా తోచే ఒక చిన్న ద్వీపం మీద ఈ ఆలయం నిర్మితమైంది. ఇక్కడి మూలవిరాట్టుని సాక్షాత్తు విభీషణుడు ప్రతిష్టించినట్లు చెప్పుకొంటారు. విష్ణుభక్తిలో శ్రీరంగానికి ఉన్న ప్రత్యేకత ఎంత చెప్పుకున్నా తక్కువే! గోదాదేవి విష్ణుమూర్తిని వివాహం చేసుకున్నది ఇక్కడే! ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని నిర్మించడానికే 300 ఏళ్లకు పైగా సమయం పట్టిందని చెబుతారు. ప్రపంచంలోనే అతి ఎత్తైన గోపురంగా ప్రసిద్ధకెక్కిన ఈ ఆలయాన్ని దర్శించకుంటే సర్వశుభాలూ జరుగుతాయని నమ్మకం.
ఇవీ పంచరంగ క్షేత్రాల విశేషం. కొన్ని జాబితాలలో ఇందులోని కుంబకోణం బదులు వటనగరంలోని రంగనాథ పెరుమాళ్ ఆలయాన్ని పేర్కొంటూ ఉంటారు.

# షిర్డీ సాయి ఆలయంలోని ఈ ప్రత్యేకతల గురించి మీకు తెలుసా!

మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా మందిరం అత్యంత పవిత్రమైన, అద్భుత సన్నిధి. గురువారం నాడు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఇక్కడికి తరలివస్తారు. షిర్డీ సాయిబాబా మందిరం ప్రత్యేకతలు ఏంటో తెలుసా..? షిర్డీ సాయి మందిరంలో నేటికీ జరిగే అద్భుతాల గురించి తెలుసుకుందాం. సాయిబాబా శిరిధాం ఏ గుర్తింపుపైనా ఆధారపడలేదు. బాధలు, కష్టాలతో అలసి పోయిన భక్తులు సాయిబాబా సన్నిధానాన్ని దర్శించుకోవడం ద్వారా జీవితంలో సుఖ సంతోషాలు పొందుతారు. షిర్డీలో ఉన్న సాయిబాబాను దర్శిస్తే సకల బాధలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. అందుకే బాబా దర్శనం కోసం ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు షిర్డీ ధామ్‌కు వస్తుంటారు. సాయిబాబా తన జీవితమంతా ఫకీరుగా సామాజిక సంక్షేమం కోసం వెచ్చించారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే బాబా బాధపడేవారు. ప్రస్తుత భౌతిక ప్రపంచంలో సాయిబాబా నుమనం చూడలేకపోయినా, ఆయన అద్భుతం ఇప్పటికీ షిర్డీ ధామ్‌లో ఉంది. సాయిబాబా భక్తులు ఆయనను దైవ స్వరూపంగా పూజిస్తారు. సాయిబాబాను హిందువు అని కొందరు, ముస్లిం అని కొందరు అంటారు. అన్ని మతాల వారికి సాయిబాబాపై విశ్వాసం ఉండడానికి ఇది ఒక కారణం. అతని పుట్టుక గురించి ఇప్పటివరకు మనకు ఖచ్చితమైన సమాచారం తెలియదు. కానీ అతను మహారాష్ట్రలోని షిర్డీ గ్రామంలో జన్మించాడని చెబుతారు. నేటికీ లక్షలాది మంది భక్తులు ఈ పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. ఇక్కడి ప్రత్యేకత గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**1. షిర్డీ పవిత్ర ధూపం :**

నేటికీ షిర్డీ ధామ్‌లో సాయి బాబా ధూపం కొన సాగు తూనే ఉంది. ఒక వ్యక్తి ఏదైనా సమస్యతో బాధ పడుతున్నట్లయితే, సాయి బాబా అతనికి ఈ ధూపం యొక్క పొగను ఇచ్చి, అతను దానిని తొలగిస్తాడని నమ్ముతారు. అందుకే సాయిబాబా ధుపానిని చాలా పవిత్రంగా భావిస్తారు. 1858లో బాబా షిరిడీకి వచ్చినప్పుడు, ద్వారక మాయిలోని ఒక మసీదులో నివసించేవారు. ఆ సందర్భంగా రోజూ ధూపం వేసేవారు. అప్పటి నుంచి ఇక్కడ రోజూ ధూమసేవ జరుగుతోంది.

**2. అద్భుతమైన వేపచెట్టు :**

సాయిబాబా షిర్డిధామ్‌లో అద్భుతమైన వేపచెట్టు ఉంది. సాయిబాబా ఈ చెట్టుకింద కూర్చొనే కాలం గడిపేవారు. ఈ వేప తీపిగా ఉండడానికి బాబా అద్భుతమే కారణం. షిర్డీకి చేరుకున్న భక్తులు ఈ చెట్టు ఆకులను పొందేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. కానీ, ఇప్పుడు ఈ చెట్టుకు ఎవరూ హాని తలపెట్టకుండా రక్షణ కంచె ఏర్పాటు చేశారు.

**3. అందరికీ దేవుడు ఒక్కడే :**

సాయిబాబా షిర్డీ ధామ్ అద్భుతాలకు ప్రసిద్ధి



చెందింది, కానీ ఈ ఆలయం ప్రపంచంలోని అత్యంత ధనిక దేవాలయాలలో ఒకటి. ఆలయ ప్రధాన హాలులో సాయిబాబా సమాధిని నిర్మించారు. సాయిబాబా నిష్క్రమణ తర్వాత ఆయన పార్థివదేహాన్ని ఈ ప్రదేశంలో ఖననం చేసినట్లు చెబుతారు. బాబా సమాధిని దర్శించిన ప్రతి భక్తుడు తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని పొందుతాడు. సాయిబాబా పల్లకిని గురువారం శారది నాడు బయటకు తీస్తారు. ఇందులో పాల్గొనేవారు ప్రతి పనిలో విజయం సాధిస్తారు. ఏ భక్తుడైనా తన కోరికతో సాయి బాబా ఆస్థానానికి చేరుకుంటే తప్పకుండా అతని కోరిక నెరవేరుతుందని అతని జీవితం ఆనందంతో నిండిపోతుందని నమ్ముతారు. బాబా హారతి సాయిధామ్‌లో రోజుకు 5 సార్లు నిర్వహిస్తారు, అవి భూపాలి, కాకడ, మధ్యాహ్న ఆరతి, ధూప హారతి మొదలైనవి. గురువారం సాయిబాబా దర్శనానికి ప్రాముఖ్యత ఉంది.

# శ్రీవిల్లిపుత్తూర్ ఆలయం వెనుక కథనం తెలుసా!

శ్రీవిల్లిపుత్తూర్ చాలా మందికి తెలిసిన పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వెనుక చాలా ఆసక్తికరమైన కథనం ఉంది. పూర్వం మార్కండేయ మహర్షి, భృగు మహర్షి ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునేవారు. వారు తపస్సు చేసుకోవడానికి సిద్ధమైన ప్రతిసారి కాలనేమి అనే రాక్షసుడు వారి తపస్సుకు భంగం కలిగిస్తుండేవాడు. దీంతో వారు శ్రీమన్నారాయణుడుని శరణు వేడారు. శ్రీమన్నారాయణుడు వారి మొర ఆలకించి కాలనేమి అనే రాక్షసుడిని అంతమొందించాడు. తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేతంగా మర్రిచెట్టు వద్ద వటపత్రశాయిగా వెలశాడు. శ్రీమన్నారాయణుడు పటపత్రశాయిగా వెలసిన ఆ ప్రాంతానికి మల్లి అనే రాణి ఉండేది. ఆమెకు ఇద్దరు కుమారులు. వారి పేర్లు విల్లి, పుట్టన్.



వారు అడవిలో వెళుతుండగా పులి కంట బడతారు. పులి వారిని వెంటాడుతుండగా శ్రీమన్నారాయనుడు వారిద్దరిని పులి బారి నుండి కాపాడతాడు. ఆ తరువాత అదే ప్రాంతంలో తనకు గుడి కట్టమని విల్లి, పుట్టన్ కు కలలో కనిపించి చెప్పాడట. దీంతో వారిద్దరూ ఆలయాన్ని నిర్మించగా.. వారిద్దరి పేరు మీదనే ఆ ప్రాంతానికి శ్రీవిల్లిపుత్తూరు అనే పేరు వచ్చినట్టు చెబుతారు. శ్రీవిల్లిపుత్తూరు ఆలయ నిర్మాణం జరిగిన కొంత కాలం తరువాత విష్ణుచిత్తుడు అనే విష్ణుభక్తుడికి తులసివనంలో ఒక పాప దొరుకుతుంది. ఆమె సాక్షాత్తూ భూదేవి స్వరూపమని తెలిస్తుంది. విష్ణుచిత్తుడు ప్రతి రోజూ తులసి మాలను శ్రీమన్నారాయణుడికి సమర్పించేవాడు. అయితే గోదాదేవి మాత్రం తులసి మాలను మొదట తను ధరించి తరువాత స్వామి వారికి అలంకరించేది. స్వామి వారి మీద తనకున్న ఎనలేని ప్రేమ, భక్తితో శ్రీ రంగ నాథుడిని చేరుకుంది. ఎన్నేళ్ళ గడిచినా సరే.. ఇప్పటికీ అక్కడ తులసి మాలలను మొదట అమ్మవారికి అలంకరించి ఆ తరువాత వటపత్రశాయికి అలంకరిస్తారట.

## డబ్ల్యూటీసీలో కమిన్స్, బుమ్రా హవా.. అత్యధిక వికెట్ల వీరులు వీళ్లే

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కొత్త ఛాంపియన్ అవతరించింది. 27 ఏళ్ల కలకు రూపమిస్తూ దక్షిణాఫ్రికా (తొలిసారి ఐసీసీ టోర్నీ విజేతగా ఆవిర్భవించింది. లార్డ్స్‌లో తెంబ బవుమా సారథ్యంలోని సఫారీ జట్టు కొత్త చరిత్ర సృష్టిస్తూ టెస్టు గద అందుకుంది. దాంతో, వరుసగా రెండోసారి విజేతగా నిలవాలనుకున్న కంగారూలకు నిరాశే మిగిలింది. అయితే.. రెండేళ్లుగా ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఈ సీజన్‌లో పేసర్ల హవా కొనసాగింది. వీళ్లలో ఆసీస్ స్పీడ్‌స్టర్లు ఇద్దరూ అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో చోటు దక్కించుకున్నారు.డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అత్యధిక వికెట్లు పడగొట్టాడు. లార్డ్స్‌లో సఫారీలతో జరిగిన ఫైనల్లో నిప్పులు చెరిగిన ప్యాటీ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు.. రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ సాధించాడు. దాంతో,





ఈ సైకిల్‌లో అతడి పేరిట 80 వికెట్లు ఉన్నాయి. ఆసీస్ సారథి 18 మ్యాచుల్లోనే 80 వికెట్లు పడగొట్టగాడు. భారత జట్టు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ యార్కర్ కింగ్ 15 మ్యాచుల్లోనే 77 వికెట్లు తీశాడు.

## లార్డ్స్‌లో చిరస్మరణీయ శతకం.. ఆపై బీరు సేవించిన సఫారీ హీరో..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఒకేఒక్కడు ఆస్ట్రేలియా విజయానికి అడ్డుగోడలా నిలిచాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో 282 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా గెలుపు బాధ్యతను భుజాలకు ఎత్తుకున్నాడు. వరల్డ్ క్లాస్ పేస్ దళం బుల్లెట్ లాంటి బంతులు సంధిస్తున్నా అదరక బెదరక క్రీజులో పాతకుపోయి.. అలుపెరగని యోధుడిలా సఫారీలను గెలుపు వాకిట నిలిపాడు ఎడెన్ మర్క్‌రమ్లార్డ్స్‌లో చిరస్మరణీయ సెంచరీతో తమ జట్టు 27 ఏళ్ల కలను సాకారం చేసిన అతడు.. సెలబ్రేషన్స్ సమయంలో ఒక అభిమాని ఇచ్చిన బీరు తాగాడు. అయితే.. 'సదరు ఫ్యాన్ మర్క్‌రమ్‌కు ఏం అవుతాడు?' అని మీడియా, ఆన్‌లైన్ చర్చ మొదలైంది. దాంతో.. తనకు బీరు ఆఫర్ చేసిన వ్యక్తి ఎవరో చెప్పేశాడీ మ్యాచ్ విన్నర్.'లార్డ్స్‌లో సూపర్ సెంచరీతో జట్టు విజయంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉన్నాను. మ్యాచ్ గెలుపొందిన క్షణంలో ఎంతో ఉద్వేగానికి లోనయ్యాను. ఆ సమయంలోనే స్టాండ్స్‌లోని నా స్కూల్ మేట్



నాకు బీరు ఆఫర్ చేశాడు. మా కల సాకారమైన వేళ..ంచరీతో తమ జట్టు 27 ఏళ్ల కలను సాకారం నేను కూడా వద్దనలేదు. అతడు నన్ను కలిసేందుకు ఎదురు చూశాడు. తీరా దగ్గరకు వెళ్లాక.. ఇదుగో బీరు తీసుకో అన్నాడు. నేను ఓకే.. లెట్స్ చిల్ అన్నాను. అప్పుడు మ్యాచ్ తర్వాత నా తొలి బీరు అది. ఆ తర్వాత చాలా బీర్లు తాగేస్తానని మనసులో అనుకుంటూ ఆ బీరును ఎంజాయ్ చేశా' అని మర్క్‌రమ్ వెల్లడించాడు.

## ఆస్ట్రేలియా డబుల్ స్ట్రోక్ .. టీమిండియాకు ఆరో ఓటమి

యూరప్ గడ్డపై జరుగుతున్న హాకీ ప్రో లీగ్ లో భారత జట్టు ఆరో ఓటమి ఎదురైంది. ఇప్పటికే నెదర్లాండ్స్, అర్జెంటీనా చేతిలో పరాజయంతో కుమిలిపోతున్న టీమిండియా.. ఆస్ట్రేలియా చేతిలో వరుసగా రెండో ఓటమిని చవి చూసింది. గత పోరులో ఆఖర్లో గోల్స్ సమర్పించుకున్న భారత్.. ఈసారి ప్రత్యర్థిని నిలువరించలేక మళ్లీ విజయం వాకిట బొక్కబోర్లాపడింది. శనివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో హర్‌ప్రీత్ సింగ్ సేన 2-3తో వెనకబడింది.గత మ్యాచ్‌లో మాదిరిగానే భారత ఆటగాళ్లు తొలి అర్ధ భాగంలోనే గోల్ సాధించారు. డిఫెండర్ సంజయ్ రానా 3వ నిమిషంలోనే పెనాల్టీ కార్నర్ ద్వారా తొలి గోల్ అందించాడు. కానీ, ఆ తర్వాత ఆసీస్ ఆటగాళ్లు టిమ్ బ్రాండ్ (4వ నిమిషం), బ్లేక్ గోవర్స్ 5 వ నిమిషంలో గోల్స్ చేయగా భారత్ వెనకబడింది. అయితే.. దిల్‌ప్రీత్ సింగ్ 36వ



నిమిషంలో గోల్ చేయగా టీమిండియా 2-2తో స్కోర్ సమం చేసింది. దాంతో 'హమ్మయ్య మ్యాచ్‌ను కాపాడుకుంటాం' అని హర్మన్‌ప్రీత్ సేన ధీమాగా ఉన్న వేళ.. భారత డిఫెండర్లను ఏమారుస్తూ కూపర్ బర్న్స్(36 నిమిషం) గోల్‌తో ఆస్ట్రేలియా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## సర్ఫరాజ్ ఖాన్ మెరుపు సెంచరీ.. తేలిపోయిన బుమ్రా

ఇంగ్లండ్ పర్యటనకు ముందు సన్నాహక పోరులో భారత ప్రధాన పేసర్ బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అయితే.. టాపార్డర్ బ్యాటర్లు మాత్రం దంచేశారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ అర్ధ శతకాలతో ఫామ్ చాటుకున్నారు. ఇండియా ఏ కు ఆడుతున్న సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసక శతకంతో మెరిశాడు.ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేయలేదన్న కసితో కాబోలు మెరుపు సెంచరీ బాదాడు. 76 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సర్లతో సెంచరీ పూర్తి చేసుకున్నాడీ చిచ్చరపిడుగు. దాంతో ఇండియా ఏ రెండో రోజు ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. అయితే.. ప్రధాన జట్టు కంటే 160 పరుగుల వెనకబడే ఉంది. పటాపంచలు చేస్తూ..బెకెన్‌హమ్‌లోని కౌంటీ క్రికెట్ మైదానంలో భారత జట్లు ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడుతున్నాయి. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్టులు ఆడిన భారత ఏ జట్టుతో



శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని సీనియర్ జట్టు తలపడిన ఈ పోరులో.. సర్ఫరాజ్ ఖాన్ సెంచరీతో తన తడాఖా చూపించాడు. 101 పరుగులతో జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై ఆడలేదు అనే సందేహాన్ని పటాపంచలు చేసిన సర్ఫరాజ్ సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. నిరుడు స్వదేశంలో ఇంగ్లండ్ మీదే అరంగేట్రం చేసిన ఈ రంజీ హీరో.. బెంగళూరులో న్యూజిలాండ్‌పై 150 పరుగులతో చెలరేగిన విషయం తెలిసిందే

## కెప్టెన్‌గా చిరస్మరణీయ విజయాలు అందించా..

## కానీ, నా జుట్టును కోల్పోయా..!

శ్రీలంక మాజీ కెప్టెన్ ఎంజెలో మాథ్యూస్ త్వరలోనే సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతున్న విషయం తెలిసిందే. స్వదేశంలో బంగ్లాదేశ్ జరుగబోయే తొలి టెస్టు అతడికి చివరి మ్యాచ్ కానుంది. రిటైర్మెంట్ వార్తను ఇప్పటికే ప్రకటించిన మాథ్యూస్ .. తన కెరియర్‌లోని పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. కెప్టెన్సీ సమయంలోనే తన జుట్టు ఎక్కువగా ఊడిపోయిందని చెప్పాడీ ఆల్‌రౌండర్.'కెప్టెన్సీ చేపట్టిన తర్వాత నా జుట్టు చాలా పోయింది. నేను ఒక్కడినే కాదు లంకకు సారథ్యం వహించిన పలువురు ఆటగాళ్లకు కూడా పెద్దగా జుట్టు లేదు. ఎందుకంటే.. దేశానికి ప్రాతినిధ్యం వహించడం వేరు. జట్టును నడిపించడం వేరు. ప్రతిసారి అదనపు బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతిఒక్కరు మనల్నే గమనిస్తారు. టీమ్ గెలిచినా, ఓడినా మనం ఏం చెబుతామో వినాలని కోట్లాది మంది ఎదురుచూస్తారు. అందుకు.. అప్పుడప్పుడు ఒత్తిడిగా అనిపిస్తుం ది. అయినా.. నేను ఆ






సవాళ్లతో కూడిన ప్రయాణాన్ని ఎంతగానో ఆస్వాదించాను. నాకు అవకాశం లభించింది. జట్టును మరొక స్థాయికి తీసుకువెళ్లాలి' అనే లక్ష్యంతోపనిచేశానుఅనిమాథ్యూస్ వెల్లడించాడు

## నెలాఖరులో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ పెళ్లి.. వ్యతిరేకిస్తున్న వెనిస్ నగర పౌరులు.

ప్రపంచ కుబేరుల్లో ఒకరు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారు. మాజీ టీవీ జర్నలిస్ట్ లారెన్ సాంచెజ్‌ను పెళ్లి చేసుకోనున్న విషయం తెలిసిందే. జూన్ చివరి వారంలో పెళ్లికి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. జూన్ నుంచి 24 నుంచి 26 వరకు వెనిస్‌లో వివాహం జరుగున్నట్లు తెలుస్తున్నది. వివాహం తేదీ, వేదికను గోప్యంగా ఉంచినా.. ఇటలీలోని వెనిస్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. దాంతో జెఫ్ బెజోస్ పెళ్లి ఏర్పాట్లేనని తేలింది.కానీ, వెనిస్‌లోని స్థానికులు పెళ్లికి భారీ ఏర్పాట్లు చేస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హై ప్రొఫైల్ వివాహం ఇప్పటికే రద్దీగా, పర్యాటకులు ఇబ్బంది పడుతున్న నగరంలో మరింత రద్దీ పెరుగుతుందని పేర్కొంటున్నారు. ఈ సందర్భంలో స్థానికులు నో స్పేస్ ఫర్ జెబోస్ పేరుతూ నిరసనలు ప్రారంభించారు. శాన్ జార్జియో ద్వీపంలోని చర్చి స్టీపుల్‌పై నో స్పేస్ ఫర్ జెజోస్ అనే బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. లా మిసెరికార్డియా అనే ఈవెంట్ హాల్‌లో వివాహం జరగవచ్చని నిరసన నిర్వాహకురాలు ఫెడెరికా టోనినెల్లో పేర్కొన్నారు.జెబోస్ అక్కడికి చేరుకోలేరంటూ ఆమె హెచ్చరించారు. తాము తమ శవాలతో రోడ్లను.. పడవలు, లైఫ్‌సేవర్స్ తో కాలువలను దిగ్బందిస్తామన్నారు. మరో



నిరసనకారుడు నా హబీ స్టెల్లా ఫే మాట్లాడుతూ.. 10 మిలియన్ డాలర్ల వివాహాన్ని ఆపేందుకు అవకాశం ఉందని.. దాన్ని అడ్డుకోవాల్సిందేనన్నారు. అయితే, వెనిస్‌కు చెందిన ప్రతిపక్ష నేత గియోవన్నీ ఆండ్రియా మార్టిని మాట్లాడుతూ.. ఈ వివాహం వెనిస్ 'డిస్నీఫికేషన్'కు ఉదాహరణ.. చేకూర్చదన్నారు. అసౌకర్యం కలుగుతుందన్నారు. తీవ్రమవుతున్న నిరసనల మధ్య, వెనిస్ మేయర్ లుయిగి బ్రుగ్నారో బెజోస్‌కు మద్దతుగా నిలిచారు.నిరసనలు సిగ్గుచేటుగా అభివర్ణించారు. ఈ వివాహం నగరానికి ఎలాంటి హాని ఉండదన్నారు. 200 మంది అతిథులను మాత్రమే ఆహ్వానిస్తారని, కాబట్టి నగర వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన అన్నారు. జెఫ్ బెజోస్ 1993లో మెకెంజీ స్కాట్‌ను వివాహం చేసుకున్నారు. దాదాపు 25 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. 2019లో విడాకులు తీసుకొని విడిపోయారు. బెజోస్, మెకెంజీకి నలుగురు పిల్లలు ఉన్నారు. బెజోస్ లారెన్ సాంచెజ్‌ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. వెనిస్‌లో జరగనున్న ఈ గ్రాండ్ వివాహానికి భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి

## సాహెూ సఫారీలు డబ్ల్యూటీసీ టైటిల్ కైవసం


ఫైనల్లో ఆస్ట్రేలియాపై అద్భుత విజయం మార్క్మ్ సూపర్ సెంచరీ 27 ఏండ్ల ఐసీసీ ట్రోఫీ నిరీక్షణకు తెర దక్షిణాఫ్రికా క్రికెట్‌లో నూతన అధ్యాయం! ఏండ్లకు ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీని సఫారీలు సగర్వంగా ఒడిసిపట్టుకున్న క్షణం. 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టైటిల్ విజేతగా నిలిచిన వైనం. చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకున్న సందర్భం.నిర్దేశిత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా..ఎయిడెన్ మార్క్మ్(136) సూపర్ సెంచరీతో అపురూప విజయం అందుకున్న సమయం. దుర్భేద్యమైన ఆసీస్ బౌలింగ్‌కు ఎదురొడ్డి నిలుస్తూ మార్క్మ్ వీరోచిత పోరాటం అసమానం. దిగ్గజాలకు సాధ్యం కాని అనితరసాధ్యమైన రికార్డును సొంతం చేసుకున్న తెంబా బవుమా నాయకత్వానికి అభిమానుల నీరాజనం. చోకర్స్ ట్యాగ్‌ను చెరిపేస్తూ దక్షిణాఫ్రికా కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన వేళా విశేషం.జూన్ 14, 2025..దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయ సందర్భం! ఎన్నో ఏండ్లుగా కండ్లు కాసేలా ఎదురుచూసిన క్షణం ఇన్నాళ్లకు సాకారమైంది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా దక్షిణాఫ్రికా కొత్త చరిత్ర లిఖించింది. ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టైటిల్ విజేతగా నిలిచి తమ చిరకాల కలను సాకారం చేసుకుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఐసీసీ ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. నిర్దేశిత లక్ష్యఛేదనలో సహచరులు విఫలమైనా తాను ఉన్నానంటూ మార్క్మ్ వీరోచిత సెంచరీతో దక్షిణాఫ్రికా విజయంలో




కీలకమయ్యాడు. స్టార్ పేస్ త్రయాన్ని దీటుగా ఎదుర్కొంటూ మార్క్మ్ చారిత్రక ఇన్నింగ్స్‌తో కదంతొక్కిన వేళ లార్డ్స్ మైదానం..సఫారీల సంబురంతో కొత్త కలను సంతరించుకుంది.లండన్: దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం! ఇన్నాళ్లు అందని ద్రాక్షగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీ ఎట్టకేలకు దరిచేరింది. లార్డ్స్ మైదానం వేదికగా శనివారం ముగిసిన ఫైనల్లో దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై చిరస్మరణీయ విజయం సాధించింది. తద్వారా 27 ఏండ్ల సుదీర్ఘ విరామం దక్కించుకున్నారు. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్యఛేదన కోసం ఓవర్‌నైట్ స్కోరు 213/2తో శనివారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన విజయాన్నందుకుంది.ఓవర్‌నైట్ బ్యాటర్లు మార్క్మ్(207 బంతుల్లో 136, 14ఫోర్లు) సూపర్ సెంచరీతో కదంతొక్కగా, గాయాన్ని కూడా లెక్కచేయకుండా కెప్టెన్ తెంబా బవుమా(66) సాధికారిక అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. బవుమా, స్టబ్స్(8), మార్క్మ్ వికెట్లు కోల్పోయినా..బెడింగ్‌హామ్(21 నాటౌట్), కైల్ వెరినె(4 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. స్టార్క్(3/66)మూడు వికెట్లతో ఆకట్టుకున్నాడు. అద్భుత సెంచరీతో జట్టు చిరస్మరణీయ విజయంలో కీలకమైన మార్క్మ్‌క్రు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.మార్క్మ్ సూపర్!నిర్దేశిత లక్ష్యఛేదన కోసం శనివారం ఆట కొనసాగించిన సఫారీలకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. గాయంతోనే ఇన్నింగ్స్ కొనసాగించిన బవుమా తన ఓవర్‌నైట్ స్కోరు ఒక పరుగు మాత్రమే జతచేస్తూ కమిన్స్ బౌలింగ్‌లో కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన స్టబ్స్ కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. దీన్ని తమకు అనుకూలంగా మలుచుకున్న ఆసీస్ స్టార్ పేసర్ స్టార్క్..స్టబ్స్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి జట్టును పోటీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశాడు.స్టబ్స్ ఔటయ్యే సమయానికి సఫారీలు విజయానికి 41 పరుగుల దూరంలో ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన బెడింగ్‌హామ్..మార్క్మ్‌క్రు జతకలిశాడు. ము ఖ్యంగా తొలి ఇన్నింగ్స్‌లో గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగిన మార్క్మ్ కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో తన సత్తాఏంటో చూపెట్టాడు. అయితే హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో మార్క్మ్ ఔట్ కావడంతో సఫారీ శిబిరంలో ఒకింత ఆందోళన చెలరేగింది. విజయానికి మరో 10 పరుగులు అవసరమైన దశలో వెరినె విన్నింగ్ షాట్‌తో దక్షిణాఫ్రికాకు విజయాన్ని కట్టబెట్టాడు.

## ఐటీసీ చేతికి శ్రేష్ట నేచురల్

**న్యూఢిల్లీ,** పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న ఐటీసీ.. 24 మంత్రా ఆర్గానిక్ బ్రాండ్‌కు చెందిన శ్రేష్ట నేచురల్ బయోప్రొడక్ట్‌ను హస్తగతం చేసుకున్నది. పూర్తిగా నగదు రూపంలో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ.472.50 కోట్లుగా నిర్ణయించింది. అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న ఆర్గానిక్ ఫుడ్ ప్రొడక్ట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ ఒప్పందం ఐటీసీకి దన్నుగా నిలువనున్నది. ఎస్ఎన్‌బీపీఎల్‌లో 100 శాతం వాటాను శుక్రవారం కొనుగోలు చేసినట్టు సంస్థ బీఎస్ఈకి సమాచారం ఇచ్చింది.భారత్‌తోపాటు విదేశాల్లో ఆర్గానిక్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రెండు నెలల క్రితమే శ్రేష్టలో మెజార్టీ వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ఐటీసీ ప్రకటించింది. దీనికి అనుగుణంగా ఈ వాటాను 100 శాతానికి పెంచుకున్నది. ప్రస్తుతం ఎస్ఎన్‌బీపీఎల్..100 రకాల ఆర్గానిక్




ఉత్పత్తులు, బ్రాండెడ్ కిరాణా సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు, మసాల దినుసులు, వంటనూనెలు, పానీయాలు, ఇతర వస్తువులను విక్రయిస్తున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను శ్రేష్ట రూ.306.1 కోట్ల ఆదాయాన్ని గడించింది. 27 వేల మంది రైతులు, 1.4 లక్షల ఎకరాల సర్టిఫైడ్ ఆర్గానిక్ భూమి, 10 రాష్ట్రాల్లో 71 క్లస్టర్లను కలిగివున్నది సంస్థ

## స్పైస్‌జెట్ లాభం మూడింతలు

**ముంబై,** చౌక విమానయాన సంస్థ స్పైస్‌జెట్ అంచనాలకుమించి రాణించింది. మార్చితో ముగిసిన మూడునెలల కాలానికిగాను సంస్థ రూ.324.87 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.119 కోట్ల లాభంతో పోలిస్తే మూడింతల వరకు అధికమైంది.కానీ, ఆదాయం మాత్రం ఏడాది ప్రాతిపదికన 16 శాతం తగ్గి రూ.1,446.37 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.1,719.3 కోట్ల ఆదాయాన్ని గడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.5,284 కోట్ల ఆదాయంపై రూ.580.74 కోట్ల లాభాన్ని గడించింది.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## మగవాడి ప్రేమకి సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు..ఆడదాని ప్రేమకి ఏమున్నాయి



కొందరు దర్శకులు ఒకే మూసలో సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడుతున్నారు. కాని కొందరు మాత్రం ఫీల్ గుడ్ మూవీస్‌తో ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రేమ కథల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ ఎమోషన్స్‌తో కూడుకున్న సన్నివేశాలతో ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నారు. తాజాగా ఫణీంద్ర నర్సెట్టి ఓ అందమైన, భావోద్వేగంతో కూడిన ప్రేమ కథను ప్రేక్షకులకి అందించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఈ దర్శకుడు మధురం షార్ట్ ఫిల్మ్, మను చిత్రాలతో రైటర్‌గా మంచి పేరు తెచ్చుకున్నాడు. చాలా గ్యాప్ తరువాత ' 8 వసంతాలు ' అనే సినిమాను తీశారు. ఈ చిత్రం జూన్ 20న రాబోతోంది చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే వదిలిన టీజర్, పోస్టర్, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తాజాగా ట్రైలర్ విడుదల కాగా, చూస్తుంటే ఇది.. అమ్మాయి ప్రేమ కథలో నుండి తీసిన సినిమాగా అర్థమవుతుంది. అమ్మాయి వేదన, ఆమె బాధ అన్నింటిని చిత్రంలో చక్కగా చూపించనున్నట్టు తెలుస్తుంది. ట్రైలర్ మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. డైలాగ్స్ మాత్రం నేరుగా గుండెల్లో గుచ్చుకుంటున్నాయి. 'చూడమ్మా ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు.. అంత్యక్రియలకు వాళ్లు పనికి రారు'..'ఆడవాళు పనికి రారా పేగు పంచి ప్రాణం పోయగలిగిన మేము.. చితి ముట్టించి మోక్షం ఇప్పించలేమా?'.. 'నా ఆనందాన్ని, మిమ్మల్ని సొంతం చేసుకోవాలనే ఆలోచనలో కాకుండా మీరు ఎదురుగా ఉన్నప్పటి క్షణాల్ని ఆస్వాధించడంలో వెతుక్కున్నా'..'ప్రేమ.. జీవితంలో ఒక దశ మాత్రమే.. అదే దిశ కాదు'..'మగాడి ప్రేమకి సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు, భాగ్య నగరాలున్నాయి.. ఆడదాని ప్రేమకేమున్నాయి.. మనసులోనే సమాధి చేసుకున్న జ్ఞాపకాలు తప్పా'.. అనే డైలాగ్స్ సినిమాలోని డెప్త్ ఎలా ఉందో తెలియజేస్తుంది. మార్షల్ ఆర్ట్స్ కాన్సెప్ట్, న్యూ ఏజ్ రొమాంటిక్ డ్రామా చిత్రంలో రవితేజ దుగ్గిరాల , హను రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించారు. హృద్యమైన పదాలతో సినిమా ఎలా ఉండబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా చెప్పకనే చెప్పినట్టు అర్థమవుతోంది.

## 'కాంతార' షూటింగ్‌లో నటుడు రిషబ్ షెట్టికి ప్రమాదం



కన్నడ నటుడు రిషబ్ షెట్టి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్1కి వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గతేడాది ఈ సినిమాలో నటిస్తున్న జూనియర్ ఆర్టిస్టులు ప్రయాణిస్తున్న వ్యాన్‌కు ప్రమాదం చోటు చేసుకోగా.. ఆ తర్వాత కొన్నిరోజులకే కపిల్ అనే నటుడు నదిలో కొట్టుకుపోయి చనిపోయాడు. మరోవైపు అదే నెలలో రాకేశ్ పూజారి అనే మరో నటుడు గుండెపోటుతో కన్నుమూయగా.. నిన్న శనివారం రోజున కాంతారలో నటిస్తున్న మిమిక్రీ ఆర్టిస్ట్ కళాభవన్ నిజూ (43) సైతం గుండెపోటుతో మృతి చెందాడు. అయితే ఈ సంఘటనలు మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో నటుడు రిషభ్ షెట్టి కూడా ఉండడం విశేషం. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటకలోని మాణి జలాశయం వద్ద జరుగుతుండగా.. ఈ షూటింగ్‌లో పాల్గొన్న నటుడు రిషభ్‌షెట్టితో పాటు 30 మంది ఆర్టిస్టులు కలిసి ప్రయాణిస్తున్న బోట్ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే వారందరూ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. ఈ ఘటనలో కెమెరాతో పాటు సాంకేతిక పరికారలు కొట్టుకుపోగా.. రిషభ్‌తో పాటు పలువురు నటులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

## ముంబై లోకల్ ట్రైన్‌లో నటి మాళవికాకు చేదు అనుభవం.. స్పందించిన ముంబై పోలీసులు



తంగలాన్, మాస్టర్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది నటి మాళవిక మోహనన్. అయితే ఈ నటి తనకు ముంబై లోకల్ ట్రైన్‌లో ఎదురైన ఒక చేదు అనుభవం గురించి తాజాగా పంచుకోగా.. దీనిపై స్పందించారు ముంబై పోలీసులు. మాళవికా మోహనన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కాలేజ్ డేస్‌లో రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ముంబై లోకల్ ట్రైన్‌లో తన స్నేహితురాళ్లతో కలిసి ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగిందని వివరించారు. మేము కూర్చున్న ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ దాదాపు ఖాళీగా ఉందని, అప్పుడు ఒక వ్యక్తి కిటికీ గ్రిల్‌కు దగ్గరగా వచ్చి, ఏక్ చుమ్మా దేగి క్యా? (ఒక ముద్దు ఇస్తావా?) అని అసభ్యంగా అడిగాడని మళావిక తెలిపారు. ఆ సమయంలో తాము ముగ్గురం పూర్తిగా నిస్సహాయంగా ఉండిపోయామని, ఏం చేయాలో తెలియక భయంతో వణికిపోయామని ఆమె పేర్కొన్నారు. సుమారు 10 నిమిషాల తర్వాత తదుపరి స్టేషన్ రావడంతో ప్రయాణికులు కంపార్ట్‌మెంట్‌లోకి రావడంతో తాము ఊపిరి పీల్చుకున్నామని చెప్పారు. అయితే ఈ సంఘటనపై ముంబై పోలీసులు తమ అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ద్వారా స్పందించారు. డియర్ మాళవిక గారు.. "మీరు మీ అనుభవాన్ని పంచుకోవడం, నగరంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేయడం మేము చూశాం. ఇలాంటి అనుభవాలు షాకింగ్‌గా ఉండటమే కాకుండా దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తాయని మేము అర్థం చేసుకోగలం. కాబట్టి, పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా, నగరంలో ఏ ప్రదేశంలోనైనా మీకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే, దయచేసి 112/100 నంబర్‌లకు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా చేయకపోవడం వల్ల నేరస్థులు మరింత ధైర్యం పొందుతారు అని పోలీసులు తెలిపారు. ముంబై నగరం మహిళలకు ఎప్పుడూ సురక్షితమైనది, దానిని మరింత మెరుగుపరచడానికి మేము ఎటువంటి ప్రయత్నం వదిలిపెట్టము. ఒకసారి ఫిర్యాదు చేస్తే, నేరస్థుడిని చట్ట ప్రకారం తగిన విధంగా శిక్షిస్తామంటూ ముంబై పోలీసు విభాగం తెలిపింది.

## ఫాదర్స్ డే స్పెషల్.. తొలిసారి కూతురి ఫేస్ రివీల్ చేసిన జబర్దస్త్ రాకింగ్ రాకేష్ సుజాత జంట





బుల్లి తెరపై ఎంతో ప్రజాదరణ పొందిన షో జబర్దస్త్. ఈ కార్యక్రమం ద్వారా పాపులర్ అయిన జంటలలో రాకింగ్ రాకేష్ %-% సుజాత జోడీ ఒకటి. వీళ్ల కామెడీ టైమింగ్, స్కిట్లలో ఉండే సరదా పంచులు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. ఇక వీరి మధ్య కెమిస్ట్రీకి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. రాకేష్ యాక్టింగ్‌తో పాటు డైలాగ్ డెలివరీలోనూ మంచి పట్టు చూపిస్తుంటే, సుజాత తన హావభావాలతో, సహజ నటనతో స్కిట్‌కు జీవం పోసేది. అయితే జబర్దస్త్‌లో కామెడీ చేస్తూ నవ్వించే రాకేష్ ఇంట్లో చాలా సీరియస్‌గా ఉంటాడని ఆమె తల్లి ఓ సందర్భంలో తెలిపారు. పెద్దకొడుకు అవ్వడం వల్ల తాము కూడా అతడికి గౌరవం ఇస్తామని.. రాకేష్ ఇంటికి వస్తే అంతా సైలెంట్ అయిపోతారని తల్లి జయలక్ష్మి వెల్లడించారు. నవరాత్రి పర్వదినాలలో మా ఇంటికకానీ, ఇప్పుడు మనవరాలు, కోడలు రావడం వల్ల ఇంట్లో సందడిగా ఉంటోందని అన్నారు. రాకేష్-సుజాతలు 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నారు. రాకేష్-సుజాత జంట సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. వారి పెళ్లి, సుజాత ప్రగ్నెంట్, సీమంతం ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేవారు. తాను తండ్రి అయిన సమయంలో హాస్పిటల్ నుంచి సుజాత, పాప ఫోటోలు షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ చేసారు జబర్దస్త్ రాకేష్. నవరాత్రి పర్వదినాలలో మా ఇంటికి మహాలక్ష్మి వచ్చింది అని తెలియజేయడం చాలా ఆనందంగా ఉంది అంటూ రాసుకొచ్చారు. అయితే ఇన్నాళ్లు తమ కూతురి ఫేస్ రివీల్ చేయకుండా జాగ్రత్త పడ్డ ఈ జంట నేడు ఫాదర్స్ డే సందర్భంగా తమ కూతుర్ని మొదటి సారి చూపిస్తున్నాం అంటూ జబర్దస్త్ రాకింగ్ రాకేష్ %-% సుజాత పలు ఫోటోలు షేర్ చేసారు. ఈ క్యూట్ ఫ్యామిలీ ఫోటోలు వైరల్ గా మారాయిరాకింగ్ రాకేష్ తన స్కిట్స్‌తో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. పలు సినిమాల్లోనూ చిన్న చిన్న పాత్రలు చేశాడు. అలాగే పలు టీవీ షోలు కూడా చేస్తున్నాడు రాకేష్. ఇక సుజాత కెరీర్ బిగినింగ్‌లో న్యూస్ ప్రజెంటర్ గా చేసింది. ఆ తర్వాత బిగ్ బాస్ లో పాల్గొంది. బిగ్ బాస్ ద్వారా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది సుజాత. ఇక ఈ జంట లవ్లీ కపుల్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## దేవర 2' కోసం వెయిట్ చేస్తున్న.. కొరటాల శివకి ఎన్టీఆర్ స్పెషల్ బర్త్‌డే విషెస్



అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం దేవర. సముద్రంపై ఆధారపడిన ప్రజల జీవితాలపై వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుంది. ఇదిలావుంటే నేడు ఈ చిత్ర దర్శకుడు కొరటాల శివ పుట్టినరోజు కావడంతో ఆయనకు పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ కూడా శివకి బర్త్‌డే విషెస్ తెలిపాడు. పుట్టినరోజు శుభాకాంక్షలు శివ!. మాట్లాడకుండానే, మౌనంగానే తన బలాన్ని చూపించే సినిమా మేకర్ మీరు. మీరు మరెన్నో స్ఫూర్తిదాయకమైన కథలను తీయాలని, మాకు గుర్తుండిపోయే మరెన్నో మంచి క్షణాలను ఇవ్వాలని కోరుకుంటున్నాను. దేవర 2తో మళ్ళీ మీతో కలిసి ప్రయాణం చేయడానికి వేచి చూ డలేకపోతున్నానుఅంటూఎన్టీఆర్‌రాసుకోచ్చాడు

## మోహన్ బాబుని కాల్చి చంపేస్తానన్న మోహన్ లాల్..



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందింది. భారీ పాన్ ఇండియన్ మూవీగా రూపొందిన కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. భారీ బడ్జెట్‌తో, స్టార్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ విష్ణు కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా మారనుంది. ఈ సినిమాలో మంచు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండడంతో పాటు నిర్మాతగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విశేషం ఏమిటంటే .. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పలు ఇండస్ట్రీ స్టార్ నటులు ఈ చిత్రంలో భాగమవుతున్నారు. అందుకే ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. ఇక సినిమా విడుదల సమీపిస్తున్న వేళ, మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో, తాజాగా కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మంచు విష్ణు, మోహన్ బాబు, డైరెక్టర్ ఆంటోనీ తదితర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ .. "ఇప్పటివరకు నేను కలిసిన స్వీటెస్ట్ పర్సన్స్ లో మోహన్ బాబు సర్ ఒకరు. ఆయన సుమారు 600 సినిమాల్లో నటించడం నిజంగా అద్భుతం అంటూ మోహన్ బాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతలో ఒక సరదా సంభాషణను మోహన్ బాబు.. మోహన్ లాల్‌తో షేర్ చేస్తూ .."మీరు నటించే సినిమాలో నేను విలన్‌గా నటించాలనుంది" అన్నారు. దీనికి మోహన్ లాల్ స్పందిస్తూ.."మీరే హీరో, నేనే విలన్‌గా చేస్తా%ా% ఆ ఛాన్స్ నాకు ఇవ్వండి" అంటూ నవ్వుతూ చెప్పారు. ఆంటోనీ ఇది సాధ్యమవుతుందా అని మోహన్ లాల్ కింద ఉన్న డైరెక్టర్ ను అడగ్గానే ఆయన ఓకే అన్నారు. వెంటనే మోహన్ లాల్ నవ్వుతూ.. "నేను విలన్ అయితే ఫస్ట్ సీన్‌లోనే మిమ్మల్ని కాల్చి చంపేస్తా అని అన్నారు. అయితే మోహన్ లాల్ ఈ మాటలు మలయాళంలో చెప్పడంతో మోహన్ బాబుకి అర్థం కాలేదు. వెంటనే విష్ణు వాటిని తెలుగులోకి అనువదించగా, మోహన్ బాబు నవ్వుతూ "వద్దు వద్దు%ా% అలా చేయొద్దు" అంటూ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు ఈ కాంబినేషన్‌ని తెరపై చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## దీపికా డిమాండ్లు అసాధారణమేమీ కావు.. దర్శకుడు కబీర్ ఖాన్ వ్యాఖ్యలు



బాలీవుడ్ టాప్ హీరోయిన్ దీపికా పదుకొణె ఓ కీలక ప్రాజెక్టు నుంచి తప్పుకున్నది. దీనికి ప్రధాన కారణం ఆమె పెట్టిన డిమాండ్లే కారణమన్న వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీపికా పనివేళలతో పాటు రూ. 25 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలపై ప్రముఖ దర్శకుడు కబీర్ ఖాన్ స్పందించారు. 'భజరంగీ భాయిజాన్', 'చందూ ఛాంపియన్' తదితర హిట్ సినిమాలను తెరకెక్కించిన దర్శకుడు.. దీపికా చేసిన డిమాండ్లు అసాధారణం కావని, న్యాయంగానే ఉన్నాయని వ్యాఖ్యానించారు. 'చిత్ర పరిశ్రమలో పని చేసే వారందరికీ వ్యక్తిగత జీవితం ఉంది. ఆరోగ్యం కూడా ముఖ్యం. స్టార్ హీరోలైన ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్ కూడా రోజుకు 8 గంటల షిఫ్ట్‌ల్లోనే పని చేస్తారు. అలాంటప్పుడు దీపికా చెప్పిన పని గంటల విషయంలో విమర్శలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు' అని కబీర్ ఖాన్ అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. 'నేను ఎప్పుడూ 12 గంటలకు మించిన షూటింగ్ చేయలేదు. ఆదివారాల్లో షూటింగ్‌లు పెట్టను. నటీనటులు తమ వ్యక్తిగత జీవితాలను పూర్తిగా త్యాగం చేయాలనే ఆలోచనను నేను ఒప్పుకోను' అని స్పష్టం చేశారు. రూ. 25 కోట్ల పారితోషికం డిమాండ్‌పై కూడా స్పందించిన కబీర్ ఖాన్ 'ప్రేక్షకాదరణ ఉన్న నటీనటులు తమ మార్కెట్ విలువకు తగిన పారితోషికం కోరడం సహజం. అది వారి స్టార్‌డమ్ ఆధారంగా నిర్ణయించాలి. వ్యక్తిగతంగా కాదు' అని పేర్కొన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. దీపికా పదుకొణె మాత్రం ఈ వివాదంపై ఇప్పటికీ అధికారికంగా స్పందించలేదు. అయితే, బాలీవుడ్‌లో పలువురు ప్రముఖులు ఈ విషయంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వాస్తవానికి సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' మూవీ తెరకెక్కనున్నది. ఈ మూవీలో హీరోయిన్‌గా తీపికా పదుకొణేను తీసుకోవాలని భావించారు. దీనిపై దీపికాను సంప్రదించగా.. భారీగా పారితోషకంతో పాటు 8గంటల షిఫ్ట్‌లోనే పని చేయనున్నట్లు స్పష్టం చేసినట్లుగా వార్తలు వచ్చాయి ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా వేదికగా చేసిన ట్వీట్ వైరల్ అయ్యింది. 'అధికారికంగా ఒప్పందం చేసుకోకపోయినా..కథ ఎవరికీ చెప్పొద్దనే నియమాన్ని పాటించాలి. నీపై నమ్మకంతో కథ మొత్తం చెప్పాను. కానీ, నువ్వు కథను రివీల్ చేసి నీ నిజస్వరూపం ఏమిటో బయటపెట్టుకున్నావు. ఒక సినిమా కోసం కొన్నేళ్లు కష్టపడాలి. అది నీకు తెలియదు. అర్థం కాదు కూడా. అయినా భయపడేది లేదు. నువ్వు కథ మొత్తం చెప్పినా నాకేమి ఫరక్ పడదు' అంటూ సందీప్‌రెడ్డి వంగా ఫైర్ అయ్యారు. అయితే, ఓ వెబ్‌సైట్‌లో స్పిరిట్ కథ బయటకు వచ్చింది. ఇందులో ఇంటిమేట్ సీన్స్ ఎక్కువ ఉన్నాయని.. ఏ రేటెడ్ మూవీ అంటూ ఆ సైట్‌లో పేర్కొనగా.. దీపికా వల్లే మూవీ స్టోరీ బయటకు వచ్చినట్లుగా సందీప్‌రెడ్డి వంగా భావించినట్లుగా పేర్కొంటున్నారు. ఆ తర్వాత మూవీ టీమ్ 'స్పిరిట్' మూవీలో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రిని తీసుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.

## కాపీ చేస్తాడంటూ ట్రోల్స్.. స్పందించిన అట్లీ



రాజా రాణి వంటి తొలి చిత్రంతోనే తనదైన ముద్ర వేసుకున్న కోలీవుడ్ దర్శకుల్లో అట్లీ ఒకరు. ఆ తర్వాత తెరి, మెర్సల్, విజిల్, జవాన్ వంటి చిత్రాలతో స్టార్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే కేవలం సున్నితమైన ప్రేమకథలనే కాకుండ, పదునైన, స్టైలిష్ యాక్షన్ డ్రామాలను కూడా అంతే సమర్థవంతంగా తెరకెక్కించగల సత్తా ఆయనకు ఉందని నిరూపించుకున్నారు. అయితే, అట్లీ తీసే సినిమాలపై తరచుగా ఒక విమర్శ వినిపిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అట్లీ కాపీ చేస్తాడంటూ ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ కాపీ ఆరోపణలపై అట్లీ తాజాగా స్పందించారు. తన సినిమాల్లో చూపించిన సంఘటనలు, పాత్రలు తన నిజ జీవిత అనుభవాలు లేదా ఇతరుల స్ఫూర్తితో తెరకెక్కించినవే అని ఆయన వివరించారు. ఈ వ్యాఖ్యలు అట్లీపై వస్తున్న విమర్శలకు ఒకరకంగా సమాధానంగా నిలిచాయి. ప్రస్తుతం అట్లీ, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్తో కలిసి ఒక భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయి హంగులతో, అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోందని సమాచారం. ఈ చిత్రం అట్లీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సినిమాతో అట్లీ తనపై వస్తున్న విమర్శలకు ఏ మేరకు చెక్ పెడతారో చూడాలి.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com